# సూర్య

చిత్తూరు | తిరుపతి

ఆదివారం | 11 ఫిబ్రవరి 2024 | పేజీలు 8


## ముగిసిన శ్రీ పురందరదాసుల ఆరాధనా మహోత్సవాలు



సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో మూడు రోజుల పాటు జరిగిన శ్రీ పురందరదాసుల ఆరాధనా మహోత్స వాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆస్థానమండ´పంలో సుప్రభాతం, ధ్యానం, సామూహిక భజన, నగర సంకీర్తనం, ఆ తరువాత హరిదాస రంజని కళాకారులతో సంగీత కార్యక్రమం నిర్వహించారు. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి శ్రీ ఆనందతీర్థాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి 3,500 మందికి పైగా భజన మండళ్ల సభ్యులు పాల్గొన్నారు.

## స్విమ్స్ ఆరోగ్య వరప్రసాదినికి 10 లక్షలు విరాళం



మిగతా 2లో

## పీల్చి పిప్పిచేస్తున్నారు!.

**అనుమతుల్లేకుండానే కార్యకలాపాలు**
**అధిక వడ్డీలు,జరిమానాలు,ఫీజులు వసూలు చేస్తున్న వైనం**
**వి.కోట ప్రాంతంలో జోరుగా ప్రైవేట్ ఫైనాన్స్ దందా**
**మొబైల్ రుణ యాప్‌లను తలపిస్తున్న సంస్థల తీరు**

వి.కోట మేజర్ న్యూస్




మిగతా 2లో



## అటు చిరుతలు... ఇటు ఎలుగు బంట్లు





**తాజాగా మళ్ళీ ట్రాప్ కెమెరాలకు చిక్కిన చిరుత**
**భక్తుల్లో వీడని భయం**
**గట్టి భద్రత ఏర్పాటు చేసిన టీటీడీ**

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**

ఇటు చిరుతలు...అటు ఎలుగుబంట్లు...ఇప్పటికి కాలినడక భక్తులకు చిరుతలు భయం వీడలేదు...తాజాగా రెండు రోజుల క్రితం లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ప్రాంతం లో చిరుత సంచరించినట్లు అధికారులు ట్రాప్ కెమెరాల్లో గుర్తించారు..దీంతో టీటీడీ, అటవీశాఖ మరింత అప్రమత్తం అయింది..రెండు రోజుల క్రితం మెట్ల మార్గంలో మారోసారి చిరుత సంచారం కలకలం రేపింది. చిన్నారి లక్షితపై దాడి చేసిన ప్రాంతంలోనే సంచరించినట్లు సీసీ కెమెరాల్లో గుర్తించారు.ఈనెల 8,9 తేదీల్లో ఎలుగుబంటి, చిరుత కదలికలు కెమెరాల్లో చిక్కాయి. తిరుమల వెళ్లే భక్తుల్ని టీటీడీ మరోసారి అప్రమత్తం చేసింది. ట్రాప్ కెమెరాలకు చిరుత, ఎలుగుబంటి కదలికలు చిక్కాయి. గడచిన నెల రోజుల్లో రెండు రోజులు ట్రాప్ కెమెరాలో కదలికలు రికార్డయ్యాయి.

మిగతా 2లో

## యాదవుల కన్నెర్ర

**యాదవులంటే అన్ని పార్టీలకు చిన్న చూపు**
**ఎన్నికలు వస్తేనే గుర్తుకు వస్తామా**

ఎన్నికలొచ్చిన ప్రతిసారి తిరుపతి అసెంబ్లీ సెగ్మెంట్ చుట్టూ పెద్ద చర్చ ఉంటుంది. తిరుపతి అసెంబ్లీకి ఎవరు పోటీ చేస్తున్నారు? ఏంటనేదానిపైనా సహజంగానే అందరిలో ఆసక్తి ఉంటుంది.మరో నెల రోజుల్లో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో తిరుపతి అసెంబ్లీ సెగ్మెంట్? మళ్లీ చర్చ మొదలైంది. ప్రజారాజ్యం పార్టీ పెట్టిన చిరంజీవి తిరుపతి నుంచి పోటీ చేశారు.

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**




మిగతా 2లో

## శ్రీ పద్మావతి అమ్మవారి సేవలో దేవాదాయ శాఖ మంత్రి

మిగతా 2లో



అమ్మవారి సన్నిధిలో దేవాదాయ శాఖా మంత్రి

## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

**మార్చి 18 నుంచి 30 వరకు పరీక్షల నిర్వహణ**
**జిల్లాలో 30921 మంది విద్యార్థులు,162 పరీక్ష కేంద్రాలు, 6 ఫ్లయింగ్ స్క్వాడ్‌ల ఏర్పాటు**
**సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా**
**జిల్లా జాయింట్ కలెక్టర్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

జిల్లాలో మార్చి18 నుంచి 30 తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా, నిర్వహించేలా పకడ్బందీగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్లో సంబందిత శాఖల సిబ్బందితో 10 పరీక్షల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

మిగతా 8 లో

## పోలింగ్ కేంద్రాలలో పక్కాగా ఏర్పాట్లు చేయండి



పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న అదితిసింగ్

**ఓటరు నమోదు అధికారి అదితి సింగ్**

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని ఏర్పాట్లు పక్కగా చేయాలని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగర పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను, ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు గదులను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు.

మిగతా 2 లో

## శ్రీ పద్మావతి అమ్మవారి సేవలో దేవాదాయ శాఖ మంత్రి.

**(తిరుచానూరు, మేజర్ న్యూస్)**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు. ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనార్థం ఆలయా నికి విచ్చేసిన మంత్రికి ఆలయం వద్ద డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈఓ రమేష్,ఏ.వి.ఎస్. ఓ శైలేంద్ర బాబు,వీఐ రామ్మోహన్, సూపరింటెండెంట్ శేషగిరి,,ప్రధాన అర్చకులు బాబు స్వామి, ఆలయ మర్యాదలతో సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.ముందుగా ధ్వజస్తంభానికి మ్రొక్కులు తీర్చుకున్న అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి వేద ఆశీర్వాదం చేశారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసారు.

## నివాళులు అర్పించిన పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి

ఐరాల, మేజర్‌న్యూస్:

పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు మండలం, వేణుతనపల్లె పంచాయతీ, వికొత్తూరు దళితవాడకు చెందిన శ్రీనివాసులు(60) అనారోగ్యం మృతి చేందడంతో శ్రీనివాసులు భౌతికకాయంను పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళి మోహన్ సందర్శించి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలికిరి మురళిమోహన్ లు పరామర్శించారు. స్థానిక ముఖ్య టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోగులలో ఆత్మస్థైర్యం నింపేందుకు పారాయణం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్

రోగులలో ఆత్మ ధైర్యం నింపేందుకు స్విమ్స్ లో విష్ణుసహస్ర నామ స్తోత్రం పారాయణం, గోవింధ నామ భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు స్విమ్స్ డీన్ డాఎం అల్లాడి మోహన్ తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం సిమ్స్ ఆస్పత్రి ఆవరణలోని శ్రీవారి ఆలయం వద్ద విష్ణుసహస్ర నామ స్తోత్రం పారాయణం గోవింధ నామ భజన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అవకాశమిచ్చిన స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా? ఆర్.వి.కుమార్ కి ఈ బృందం ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. డా? అల్లాడి మోహన్ మాట్లాడుతూ.. ప్రస్థుతం అమలులో వున్న వైద్య విధానంలో రోగానికి వైద్యం అందుతోంది. సనాతన ధర్మంలో భారతీయ సంస్కృతిలో అనాధిగా కేవలం రోగానికే కాకుండా రోగికి వారి పరివారానికి కూడా వైద్య సేవలు అందించడం పరిపాటి. అందుకు మందులు, శస్త్ర చికిత్సలతో పాటు భగవదనుగ్రహం పొందేందుకు శ్రీవిష్ణుసహస్ర నామ స్తోత్రం పారాయణం, గోవింధ నామల పారాయణం. ధన్వంతరి మంత్రం జపం తోడ్పడుతాయిన్నారు. స్విమ్స్ లో వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం జరిగే పారాయణ కార్యక్రమం జనహితం, సమాజహితం, ప్రసంశనీయమని తెలియజేశారు.



## పీల్చిపిప్పిచేస్తున్నారు!.

వి.కోట మేజర్ న్యూస్

వి.కోట మండలంలో ఇంటి ఫైనాన్స్ చేసే కొన్ని సంస్థలు రుణ గ్రహీతల రక్తం పీలుస్తున్నాయి. మొబైల్ రుణ యాప్‌ల పేరుతో దారుణంగా వేధిస్తున్న కొన్ని సంస్థల ఆగడాలు ఇటీవల వెలుగులోకి రాగా వాటికి ఏ మాత్రం తీసిపోని రీతిలో కొందరు ఫైనాన్స్ వ్యాపారులు ప్రజలను తీవ్రంగా వేధింపులకు గురి చేస్తున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండానే ఇంటి ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ అధిక వడ్డీలు గుంజుతున్నారన్న ఆరోపణలున్నాయి.

ఇంటి వాహనాలకు ఫైనాన్స్ చేసే కొన్ని సంస్థలు రుణ గ్రహీతల రక్తం పీలుస్తున్నాయి. కొన్ని ప్రైవేటు ఫైనాన్సల పేరుతో దారుణంగా వేధిస్తున్న కొన్ని సంస్థల ఆగడాలు ఇటీవల వెలుగులోకి రాగా వాటికి ఏ మాత్రం తీసిపోని రీతిలో కొందరు ఫైనాన్స్ వ్యాపారులు ప్రజలను తీవ్రంగా వేధింపులకు గురి చేస్తున్నారని,ఎలాంటి అనుమతులు లేకుండానే ఇంటి ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ అధిక వడ్డీలు గుంజుతున్నారన్న ఆరోపణలున్నాయి.కట్టడి చేసే అధికారులు లేకపోవడంతో వారి ఆగడాలకు అంతేలేకుండా పోయిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.కొందరు వ్యాపారులు ప్రభుత్వానికి కానీ,వాణిజ్యపన్నుల శాఖకు గానీ, జీఎస్టీ అధికారులకు గానీ జవాబుదారిగా లేకుండా వ్యాపారం కొనసాగిస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా పలమనేరు,గంగవరం,పెద్దపంజాణి, వి.కోట మండలాల్లో పరిసర ప్రాంతంలో రిజర్వు బ్యాంకు నిబంధనలకు విరుద్ధంగా ఇంటి ఫైనాన్స్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయ లుగా సాగుతోంది.ఈ ప్రాంతంలో కొందరు ఫైనాన్స్ పేరుతో వచ్చి వ్యాపారం చేస్తున్నారంటే ఇక్కడ వ్యాపారం ఎంత లాభసాటిగా ఉందో అర్థమవుతోంది.

నిబంధనలు ఇవీ..ఇంటి ఫైనాన్స్ వ్యాపారం నాన్‌బ్యాంకింగ్ కింద వస్తుండగా..ఫైనాన్స్ సంస్థలు రిజర్వు బ్యాంకు నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది.ఫైనాన్స్ సంస్థలు తమ ఫరం లేదా లిమిటెడ్ కంపెనీ పేరుతో రిజిస్టర్ అయి రిజర్వు బ్యాంకు నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది.ఈ అనుమతులు పొందిన తరువాతే ఫైనాన్స్ వ్యాపారం చేయాల్సి ఉంది.కానీ ఈ ప్రాంతంలో కొన్ని ఫైనాన్స్ సంస్థ కూడా రిజర్వు బ్యాంకు అనుమతి పొందలేదు.వీరి వ్యాపారం కూడా కొందరు అనధికారికంగా నిర్వహిస్తున్నారు. కొందరు వ్యాపారులు ఫైనాన్స్ సంస్థలను రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇతర అనుమతులు లేకుండా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు.వీరి వ్యాపారం సాలీనా రూ.లక్షల్లో కొనుసాగు తున్నా.. కనీసం ఇన్‌కం టాక్సు రిటర్న్ కూడా ఇవ్వటం లేదనే సమాచారం. పలమనేరు ,గంగవరం,పెద్దపంజాణి,బైరెడ్లపల్లి,

## సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : డాక్టర్ చంద్ర మహేష్



**గుడ్‌పాల, మేజర్‌న్యూస్**:గుడిపాల మండల కేంద్రంలో రాంబద్రాపురం గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు డాక్టర్ చంద్ర మహేష్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర మహేష్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండ టమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిం చారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆయన తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని చంద్ర మహేష్ సూచించారు. సుమారు85మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర మహేష్ ఉమామహేశ్వరి, అనిత, అనురాధ చంద్ర ,శివగామి. 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## భవ్యశ్రీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**పెనుమూరు, మేజర్‌న్యూస్:**

పెనుమూరుమండలంలోని, ఠాణావేణుగోపాలపురలో గ్రామంలో ఇటీవలి అనుమానాస్పదంగా మృతిచెందిన భవ్యశ్రీ కుటుంబాన్ని ఆదివారం గుంటూరు ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఏసురత్నం మాట్లాడుతూ భవ్య శ్రీ కుటుంబం నీరు పేద కుటుంబమని ఆ కుటుంబానికి తమ వంతు ఆర్థికంగా ఆదుకునేందుకు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని, అలాగే వడ్డెర ఉద్యోగస్తుల కమిటీ సభ్యులు డెబ్బైవేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని భవ్యశ్రీ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు పురుషోత్తం,జిల్లా అధ్యక్షుడు మణి,వడ్డెర ఉద్యోగస్తుల కమిటీ సభ్యులు శ్రీనివాసులు,తన్నీరు రాయల్ బాబు, రాధమ్మ,వడ్డెరనాయకు లుబా స్కర్,పెద్దన్న,మనోహర్,కుమారి పాల్గొన్నారు.

## అరాచక పాలన పై శంఖారావం

**120 అసెంబ్లీ నియోజకవర్గాలలో పర్యటన**

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకిటీల సురేంద్ర కుమార్**



చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్: అధికార వైకాపా అరాచకాలక పాలనకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పూరించిన నాదమే శంఖారావం అని రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్ అన్నారు. యువగళం పాదయాత్రలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటించని 120 నియోజకవర్గాలలో శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం ప్రజలకు అందించబోవు పథకాలను గూర్చి తెలియజేయునట్లు తెలిపారు. నిరుద్యోగంతో, ఉపాధి అవకాశాలు లేకుండా యువత తీవ్ర ఇబ్బందులు పడుతుండగా అధిక ధరలు, విద్యుత్ చార్జీలు , పన్నులు పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కష్టాలలో ఉన్న రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టిడిపి ప్రతిష్టాత్మకంగా నారా లోకేష్ శంఖారావం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

## స్విమ్స్ ఆరోగ్య వరప్రసాదినికి 10 లక్షలు విరాళం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...అనంతపురం జిల్లా గుంతకల్ కు చెందిన ప్రస్థుతం బెంగుళూరులో స్థిరపడిన రాచూరు వెంకట కిరణ్, వారి కుటుంబ సభ్యులు స్విమ్స్ శ్రీబాలాజి ఆరోగ్య వరప్రసాదిని పథకానికి 10,00,116 రూపాయలు విరాళ ంగా ఇచ్చారు. ఈ మేరకు శనివారం స్విమ్స్ డైరెక్టర్ కార్యాల యంలో ఇంచార్జి డైరెక్టర్ డాక్టర్ రామ్ కు విరాళానికి చెందిన డీడీని దాతలు అందజేశారు. ఈ సందర్భంగా దాత రాచూరు వెంకట కిరణ్ మాట్లాడుతూ శ్రీవారిపై భక్తితో పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం కోసం విరాళం అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి డైరెక్టర్ డా? రామ్ దాత రాచూరు వెంకటకిరణ్ రాచూరు ఆదిలక్ష్మి, లక్ష్మి ప్రసన్న, వెంకట విజయ ఆదిత్య, వెంకట శ్రీమిహిత్ క్రిష్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ విరాళాన్ని స్విమ్స్ చికిత్స పొందు తున్న పేదవారి కొరకు వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ వరుణ్ తేజ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో పక్కాగా ఏర్పాట్లు చేయండి

ముందుగా ఈవియం, బ్యాలెట్ బాక్సులు భద్ర పరిచేందుకు ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు గదులను పరిశీలించారు. అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం ఏమరాల్డ్స్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాల గదులు, మాలవ్యాజి మునిసిపల్ స్కూల్, శ్రీపద్మావతి బాలికల హై స్కూల్, ముత్యాల రెడ్డి పల్లి ఎం.పి. డి. ఓ కార్యాల యం వద్ద గల పోలింగ్ కేంద్రాలు, కోర్టు వద్ద గల శ్రీకోదండరామ స్కూల్, మహతి వెనుక గల ఎస్వీ హై స్కూల్, ఆర్.ఎస్. మాడా స్ట్రీట్ స్కూలో గల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల్లో గాలి, వెలుతురు బాగా వచ్చేలా చూడాలన్నారు. ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు, త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం ఉండేలా చూడాల న్నారు. అలాగే అన్ని పోలింగ్ కేంద్రాల్లోకి వృద్దులు, వికలాంగులు వెళ్లేందుకు ర్యాంప్ ఏర్పాటు చేయాలని, అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పక్కగా చేపట్టాలని అధికా రులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.ఈ. మహేష్, తేజస్విని, సెక్టోరాల్ ఆఫీసర్స్, బి.ఎల్ .ఓ.లు ఉన్నారు.

## యాదవుల కన్నెర్ర

ఈసారి పవన్ కల్యాణ్ కూడా పోటీ చేస్తారని చర్చ ఉంది. దీంతో తిరుపతి అసెంబ్లీ సెగ్మెంట్ పై అందరి దృష్టి పడింది. ప్రస్తుత తిరుపతి సిట్టింగ్ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఉన్నప్పటికీ.. వచ్చే ఎన్నికల్లో భూమన కరుణాకర్‌రెడ్డి తనయుడు భూమన అభినయ్ రెడ్డి పోటీ చేస్తారనే వైసీసీ అధిష్టానం ప్రకటించింది. కానీ..తిరుపతి అసెంబ్లీ సెగ్మెంట్?లో బీసీల ఓటు బ్యాంకు ఎక్కువ. ఇక్కడ బలిజ, యాదవ సామాజికవర్గాల ఓట్లు అధికంగా ఉంటాయి. ఈసారి టీడీపీ బీసీ అభ్యర్థిని బరిలోకి దించొచ్చనే చర్చ మొదలైంది. పొత్తులో భాగంగా జనసేనకు కేటాయిస్తే..పవన్ కల్యాణ్ పోటీ చేస్తారనే ప్రచారం కూడా ఉంది. ఒకవేళ పవన్ కాదంటే.. బలిజ సామాజికవర్గానికి చెందినవాళ్లు టిక్కెట్ ఆశిసు న్నారు. ఈ. కానీ..ఆ నలుగురిలో యాదవ సామాజికవర్గం నుంచి ఒక్కరు కూ డా లేరు. ఈ నేపథ్యంలో దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేస్తున్న తమను టీడీపీ నిర్లక్ష్యం చేస్తోంది, అవమాని స్తోంది..అంటూ యాదవ సామాజికవర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దీనిపై తెలుగుదేశం పార్టీ ఏ రకంగా స్పందిస్తుందో వేచి చూద్దాము..

## అటు చిరుతలు...ఇటు ఎలుగు బంట్లు

శ్రీ నరసింహ స్వామి ఆలయానికి సమీపంలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలకు చిక్కిన చిరుత, ఎలుగుబంటి కదలికలు దొరికాయి. దీంతో టీటీడీ అప్రమత్తం అయ్యింది.. తిరుమలకు నడకమార్గంలో వెళ్లే భక్తులకు కొన్ని సూచనలు చేసింది. భక్తులు అప్రమత్తంగా ఉండాలని.. గుంపులు గుంపులుగా వెళ్లాలని సూచించారు.గతంలో అలిపిరి మెట్ల మార్గంలో పలుసార్లు చిరుతులు సంచరించాయి. కొంతకాలం క్రితం ఓ బాలుడిపై దాడి చేయగా.. ఆ తర్వాత నెల్లూరు జిల్లా కోవూరుకు చెందిన బాలిక లక్షితపై దాడి చేసి చంపేసింది. దీంతో అప్రమత్తమైన టీటీడీ, అటవీశాఖ అధికారులతో కలిసి బోన్లు ఏర్పాటు చేసి ఐదు చిరుతల్ని బంధించారు. దీంతో చిరుతల బాధ తప్పిపోయిందని అటవీశాఖ అధికారులు భావించారు.. కానీ తాజాగా మరో చిరుత, ఎలుగుబంటి సంచరించినట్లు గుర్తించడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే నడకమార్గంలో కొన్ని నిబంధనల్ని అమలు అమలు చేస్తున్నారు.

# విజయం విద్యార్థులకు స్పానిష్ భాష సర్టిఫికేట్లు



## విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** విజయం కళాశాల లోని విద్యార్థులకు స్పానిష్ భాష శిక్షణ ఆన్లైన్ ద్వారా పూర్తయిన సందర్భంగా వారికి సర్టిఫికేట్లు అందజేయడం జరిగిందని విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి కలిగిన డెజర్ట్ సైడ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, దుబాయి వారితో విజయం కళాశాల గత ఏడాది అంగీకారం చేసుకున్నది. ఇందులో భాగంగా ఆ సంస్థ తమ ప్రతినిధులతో విజయం విద్యార్థులకు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా మూడు నెలల పాటు స్పానిష్ భాష యందు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ గత వారంతో ముగియడంతో ఆ సంస్థ శిక్షణ ముగింపు కార్యక్రమం శనివారం స్థానిక విజయం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దక్షిణ స్పెయిన్ కు చెందిన స్పానిష్ బోధకుడు సిమోన్ డెల్ తోర్చియో, డెజర్ట్ సైడ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ శిక్షణ నిపుణుడు ఆస్తిక్ విచ్చేసి దుబాయ్ ప్రభుత్వం అందచేసిన శిక్షణ సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధినేత డా. ఎం. తేజోమూర్తి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచీకరణలో స్పానిష్ భాష యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలియ చేస్తూ, ఈ భాషకు నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు ప్రపంచీకరణ నేపథ్యంలో 'ఐటి రంగంలో విదేశీ భాషా నిపుణులుగా' మంచి ఉద్యోగ అవకాశాలు అందుకోగలరని తెలిపారు. విజయం కళాశాలలో "విదేశీ భాష విభాగం" ప్రారంభించామని, భవిష్యత్లో జర్మన్, ఫ్రెంచ్ అరబిక్ భాషలలో కూడ విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డా. ఎం. శైలజా మూర్తి, అధ్యాపకులు రమణ ప్రసాద్, జగదీష్, సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ పి సి సి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మ బహిరంగ సభను విజయవంతం చేయండి.

### ఎపి సీసీ డేలే గే పాటూరు పరదేశి

**ఐరాల,(మేజర్ న్యూస్)** ఈనెల 11 వతేది ఉదయం నగరి పట్టణంలో జరిగే షర్మిలమ్మ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని ఏపీసీసీ డెలిగే పరదేశి కోరారు. తేది ఉదయం 11 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుండి ర్యాలీగా వెళ్లి భోజనం అనంతరం నగిరి పట్టణంలో బహిరంగ సభ జరుగును చిత్తూరు పార్లమెంట్ లోని ఉన్న ఏడ అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ కమిటీ నేతలు నాయకులు నూతన ఎన్నికైన మండల అధ్యక్షులు అనుబంధ సంస్థ అయిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ యువజన మరియు అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగ సభను విజయవంతం చేయవలసినదిగా పరదేశి విజ్ఞప్తి చేశారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఎస్ఆర్ పురం మండలం ఏఎం పురం గ్రామం చెందిన లోకనాథరాజు వారి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శనివారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ వి మైదానం తిరుపతి హక్కు

### భవిష్యత్తు తరాల కోసం మైదానంలో నిర్మాణ పనులు ఆపాలి లేకపోతే అఖిలపక్షంగా ఏర్పడి పరిపాలన భవనం ముట్టడిస్తాం పూర్వ విద్యార్థుల వెల్లడి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...ఎస్ వి హై స్కూల్ క్రీడా మైదానం తిరుపతి హక్కుని, దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆ స్కూల్ పూర్వ విద్యార్థులు డిమాండ్ చేశారు. ఎస్ వి హై స్కూల్ 1968–2020లో విద్యను అభ్యసించిన విద్యార్థులం దరూ కలసి సంఘం ఏర్పడి క్రీడా మైదానంలో జరిగే వసతి గృహ పనులను ఆపాలని గతవారం ధర్నా చేసిన విషయం విదితమే. విన్నపాన్ని టిటిడి పట్టించుకోకుండా మైదానంలో నిర్మాణ పనులను కొనసాగిస్తున్న నేపథ్యంలో శనివారం ఎస్వీ హై స్కూల్ పూర్వవిద్యార్థులు ఆర్కాట్ కృష్ణప్రసాద్,బై ఎన్ సేవ్ మధు ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వవిద్యార్థి వూకా విజయకుమార్ మాట్లాడారు. 134 ఏళ్ల ఘనచరిత్ర కలిగిన క్రీడామైదానాన్ని వసతి గృహం పేరుతో అడ్డుపడడం సమంజసం కాదన్నారు. భవిష్యత్తు తరాల కోసం క్రీడ మైదానంలో నిర్మాణ పనులు ఆపాలని, ఈ ప్రతిపాదనను విరమించుకోకపోతే అఖిలపక్షం ఏర్పడి టిటిడి పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎస్వీ హై స్కూల్ క్రీడా మైదానంలో ఎంతోమంది పెదవిద్యార్థులు క్రీడలు అడిన ప్రస్తుతం ఉన్నతస్థానంలో ఉన్నట్లు తెలిపారు. అంతేకాక ప్రతిపాదనను విరమించేవరకు పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. బై ఎన్ సేవ్ మధు మాట్లాడుతూ పూర్వవిద్యార్థుల సంఘం ద్వారా త్వరలో అన్ని రాజకీయపక్షాలను ఏకంచేసి మైదానాన్ని సాధించుకొంటామన్నారు. పూర్వవిద్యార్థులు గుండ్లూరు వెంకటరమణ, అబ్బులు, వీర మోహన్, దేవరాజులు, లక్ష్మీనారాయణ, లీలా కృష్ణ, బాలశివ కుమార్, రవీంద్ర గుప్త, పురుషోత్తం, పచ్చ సుబ్రహ్మణ్యం, తులసిరామిరెడ్డి పాల్గొన్నారు

# విద్యార్థులు శాస్త్రీయ ప్రతిభను అలవర్చుకోవాలి




## శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఇన్స్పైంమనక్ తిరుపతి జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కాంపిటేషన్లను శ్రీకాళహస్తి పట్టణం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభమ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులచే ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల స్టాల్స్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ప్రతిభను వెలికితీసి వారిని బాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఇన్స్పైర్%--% మనక్ వైజ్ఞానిక మేళా కార్యక్రమాలు చేపట్టి బాల మేధావులను గుర్తిస్తుందని, తద్వారా దేశానికి మంచి శాస్త్రవేత్తలు తీర్చిదిద్దడమే ఇన్స్పైర్మనక్ వైజ్ఞానిక ప్రదర్శన ఉద్దేశమని తెలియజేశారు. దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, బోర్డు మెంబర్ మున్నా,ఆర్కాట్ శంకర్,మనీ నాయు డు, కొల్లూరు హరి నాయుడు, కంట ఉదయ్ కు మార్, ఫజల్, పటాన్ ఫరీద్, మాధవయ్య, మటన్ మని, పసల రామచంద్రయ్య, హరి, శ్రీవా రి సురేష్, మొద్దు మూడి రవి, పత్తి మనీ, జిలానీ ,దా ము, రంగయ్య, సాగిరబీ, సునీత సింగ్, ప్రమీ ల మ్మ, శ్యామల, కొల్లూరు జయ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును ఆకస్మిక తనిఖీ చేసిన కమీషనర్

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ డంపింగ్ యార్డును కమిషనర్ డా. జె అరుణ శనివారం ఉదయం తనిఖీ చేశారు. డంపింగ్ యార్డ్ లో వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. డంపింగ్ యార్డులో ముందు కొచ్చిన వ్యర్థాలను సత్వరం వెనక్కి తరలించాలన్నారు. వ్యర్థాలన్నీ ఎందుకిలా ముందుకు వచ్చాయని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. వ్యర్థాలను క్రమపద్ధతిలో నిర్వహించాలని ఆదేశించారు. డంపింగ్ యార్డులో వ్యర్థాల ప్రాసెసింగ్ పకడ్బందీగా చేపట్టాలన్నారు. విండ్రో కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ యూనిట్లను పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను చిన్న ముక్కలుగా కొత్తరించే పల్వరైజేషన్ యంత్రం, ఇతర యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ ఖాళీ స్థలంలో సేంద్రియ వ్యవసాయం జరుగుతున్న తీరును పరిశీలించి, కూరగాయల సాగును విస్తరించాలన్నారు. వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య పాల్గొన్నారు.



# 16 న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుప్పం రాక



**శాంతిపురం మేజర్ న్యూస్...** ఈ నెల 16 న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుప్పంలో పర్యటించనున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పర్యటను పురస్కరించుకొని ముఖ్యమంత్రి బహిరంగ సభ కోసం కలెక్టర్ షగిలి షన్మోహన్, జిల్లా ఎస్పీ జాషువా, రామకుప్పం మండలంలో మిట్టపల్లి వద్ద శనివారం స్థల పరిశీలన చేశారు. ఈ సభ ద్వారానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేయూత పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా బటన్ నొక్కి నిధులు విడుదల చేయనున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ షగిలి షన్మోహన్ అధి కారులతో కలిసి రామకుప్పం మండలంలోని వర్దికుప్పం వద్ద హంద్రీనీవా కాలువను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎన్ రెడ్డెప్ప, జడ్పీ చెర్మన్ జి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ రేస్కో చైర్మెన్ సెంథిల్ కుమార్, కు ప్పం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రెడ్డప్ప, నాలుగు మండలాల జడ్పీటిసిలు, ఎంపీపీలు, రాష్ట్ర వివిధ శాఖల కార్పొరేషన్ ల డైరెక్టర్లు, నాలుగు మండలాల కన్వీనర్లు, మరియు నాయకులు కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండ లాల అధికారులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్ విద్య

### ఆకర్షణలకు లోను కావద్దండి... కన్న తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చండి ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాల అవరోధించాలి... ప్రముఖ సినీనటుడు డాక్టర్ మోహన్ బాబు



**చంద్రగిరి, మేజర్న్యూస్ ..** విద్యార్థుల భవిష్యత్తు విద్యే అనే విధంగా, ఎలాంటి ఆకర్షణలకు లోను కాకుండా, కన్న తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చి ఉన్నత శిఖరాల అవరోదించాలని ప్రముఖ సినీ నటు డు, మోహన్ బాబు యూని వర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ మోహన్ బాబు అన్నారు. మోహన్ బాబు యూని వర్సిటీలో ఇంజనీరింగ్, ఫా ర్మసీ, నర్సింగ్, డిప్లమా, అగ్రికల్చర్, పారామెడికల్ వివిధ విభా గాలలో కొ త్తగా చేరిన ప్రథమ సం వత్సరం విద్యా ర్థులకు దాసరి ఆడిటోరియంలో స మావేశ మ య్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహ న్ బాబు మాట్లాడుతూ వి ద్యార్థులు దీక్ష, పట్టుద ల, కృషి తో ఏదైనా సాధించ వచ్చునన్నారు. గురు వే బ్రహ్మ, గురువే విష్ణు, గు రువే మహేశ్వరుడిగా ప్ర తి విద్యార్థి భావించాల న్నారు. తల్లిదండ్రుల కల ల ను సాధించి జీవితంలో పురుగు అభివృద్ధి సాధిం చాల్సిన అవసరం విద్యార్థు లకు ఎంతో ఉందని తెలిపారు. ఇక్కడ వచ్చిన ధ్యే యం మరచి ఎలాంటి ఆకర్షణలకు లోను కాకు ండా, చదువులే పరమా విదిగా భావించి అత్యుత్తమంగా అన్ని రంగాలలో రాణించా లన్నారు. కన్న తల్లిదండ్రులకు గర్భశో కం మిగలకుండా, వారి ఆశలు నెరవేర్చేటట్లు ప్రతి ఒక్కరూ విద్య పట్ల బాబు ఆకర్షితులు కావాల న్నారు. ఈ వయసులో కేవలం చదివే ధ్యేయంగా విద్యార్థులు బ్రతకాల్నారు. ప్రైవేట్ హాస్టల్లో ఉన్న విద్యార్థుల సైతం క్రమశిక్షణతో ఉండి, సాటి విద్యార్థుల పట్ల తాను భూతితో ఉండాలన్నారు. ఇతర విద్యార్థులను ఎలా ంటి ఇబ్బందులు పెట్టిన సహించేది లేదన్నారు. మన కళాశాల గత 25 సంవత్సరాలుగా ర్యాగింగ్ దూరంగా ఉందని, ఆ విషయంలో ఎంతో నిర్భయముతో ఉండి సాటి విద్యార్థుల పట్ల ప్రేమ దయ కలిగి ఉండాలన్నారు.



## ముగిసిన సంస్కృతి సంభాషణ శిబిరం


కార్యక్రమంలోపాల్గొన్న ప్రముఖులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, ఎడ్యుకేషన్ విభాగం ద్వారా విద్యార్థులకు పది రోజులు పాటు నిర్వహించిన సంస్కృత సంభాషణ శిబిరం శనివారం అన్నారావు సభ భవనంలో ఘనంగా ముగిసింది. ఇందులో సంస్కృతి శిబిర ప్రశిక్షణ వర్గ ద్వారా విద్యార్థులకు సంస్కృతం లో ఏ విధంగా మాట్లాడాలి అనే అంశం పైన శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమనికి సంస్కృత భారతి ప్రచార వరిష్టాచార్యులు మరుదూరు నరసింహచార్యులు ముఖ్య అతిథిగా విచ్చేసి సంస్కృత భాష ప్రచార ప్రసారం గురించి చక్కగా వివరించి, దాని అభివృద్ధికి ఎలా విద్యార్థులు కృషి చేయాలని తెలియజేశారు. సభాధ్యక్షులుగా విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య గుల్లపల్లి రామకృష్ణ మూర్తి మాట్లాడుతూ శిక్షణం పొందిన విద్యార్థులు తిరుపతి నగర వ్యాప్తంగా సంస్కృత శిబిరాలను నిర్వహించి, సంస్కృత భాషను అందరికి ప్రచారాన్ని చేయాల్సిన కర్తవ్యం మనందరిపైన ఉన్నదని వివరించారు. ఛాత్ర కళ్యాణ సంకాయ ప్రముఖులు సింగరాజు దక్షిణామూర్తి పాల్గొని విద్యార్థులం దరూ సంస్కృత భాషను చక్కగా తెలియజేసి తద్వారా భవిష్యత్తులో మీరందరూ సంస్కృతంలోనే మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమం అంతటికి మార్గదర్శ కులుగా ఎడ్యుకేషన్ విభాగం విభాధ్యక్షులు ప్రొ.కె.కాదంబినీ వ్యవ హరించి సంస్కృత భాష ప్రచారం మహత్వాన్ని తెలియజేశా రు. సంయోజకులుగా ఆచార్య శివపురం మురళీధర్రావు,సహసంయోజకులుగా డాక్టర్. ఏ.శేఖర్ రెడ్డి, డాక్టర్.ఆలోక్ మండల్, సభాసంచాలనం డాక్టర్.ఏ.శేఖర్ రెడ్డి, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో బలిజలకు ప్రాధాన్యత శూన్యం

### చిత్తూరు జిల్లా బలిజ సేవా సంఘం నాయకులు ఓయం రామదాసు



మాట్లాడుతున్న బలిజ సంఘంనాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** వైసిపి పార్టీలో బలిజ కుల స్తులకు ప్రాధాన్యత లేదని చిత్తూరు జిల్లా బలిజ సేవా సంఘం నాయకులు ఓ యం రామదాసు తెలిపారు. శనివారం చిత్తూరు ప్రెస్ క్లబ్ లో బలిజ సేవా సంఘం నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు అసెంబ్లీ స్థానానికి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికి ఇవ్వడంతో, ప్రస్తుత ఎమ్మెల్యేకి రాజ్యసభ సీటు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చివరి క్షణంలో ఆరని శ్రీనివాసులుకు కేటాయించలేదని ఇందుకు నిరసనగా పార్టీలకు అతీతంగా తాము వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్న బలిజలు వారి ఉనికికే దెబ్బతీసే విధంగా అధికార పార్టీ వ్యవహరిస్తోందని, రానున్న ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ నాయకులు బాలాజీ, తులసి, రవితో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

### జగన్ రెడ్డి అరాచకంపై

# నారా లోకేష్ పూరించిన నాదమే శంఖారవం

### బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్‌జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను, దౌర్జన్యాలను ప్రజల తెలపడం కోసం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన నాదమే శంఖరవం శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నేత బొజ్జల సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్ర జరగని నియోజకవర్గలలో 50 రోజులు 120 నియోజకవర్గలలో నారా లోకేష్ ఈ శంఖరవం యాత్ర చేస్తారు, ప్రజలు, యువత, రైతులు అన్ని వర్గాల ప్రజలు లోకేష్ గారి సభలకు వేచించుస్తున్నారు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలన్నా, యువత కి ఉద్యోగాలు రాఎలన్న, మన ఆస్థి కి రక్షణ ఉండాలన్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలిపారు,

# తెలుగుదేశం పార్టీ సంసిద్ధం కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నానాటికి రాష్ట్రంలో పెరుగుతున్న రాజకీయ వేడి ఇరు పార్టీల నాయకులలో కార్యకర్తలలో ఉత్సాహాన్ని రెట్టింపజేస్తూ సై అంటే సై అనే విధంగా మాటల యుద్ధానికి సిద్ధమవుతూ వాటిని కరపత్రాల ద్వారా ప్రజలకు చేరవేసే విధంగా సంసిద్ధం అనే కరపత్రాన్ని తెలుగుదేశం పార్టీ వారు శనివారం నాడు కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త పట బద్రులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు గుడిపల్లి మండల అధ్యక్షులు బాబు నాయుడు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ మధ్యకాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు సిద్ధం అనే కార్యక్రమం ద్వారా ప్రజల మధ్యకు వస్తున్న తరుణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధం అనే పోస్టర్లను బ్యానర్ల రూపంలో ప్రతి గ్రామంలోనూ నెలకొల్పడం వాటికి దీటుగా జనసేన మరియు తెలుగుదేశం పార్టీ సంసిద్ధం బ్యానర్లను ఏర్పాటు చేస్తూ ప్రజలకు అధికార పార్టీని చూసి భయపడే రోజులు పోయాయని సంకేతాలను కరపత్రాల రూపంలో తెలుపుతున్నారు. అందులో భాగంగానే శనివారం నాడు విడుదల చేసిన కరపత్రాలను కుప్పం నియోజకవర్గ మొత్తం ప్రతి గడపలోను ఉంటుందని మండల అధ్యక్షులు బాబు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త కదిలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బు, సర్పంచ్ గోపాల్ యువ నాయకులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయండి

### కమీషనర్ డా. జె అరుణ



**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగర పాలక పరిధిలో ఇంటి స్థలాలు, గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని నగర కమిషనర్ డా. జె అరుణ అధికారులు, వార్డు కార్యదర్శులను ఆదేశించారు. నగర పాలక పరిది లో వార్డు సచివాలయాల్లో జరుగుతున్న పేదలందరికీ ఇల్లు.. గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కమిషనర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాంబయ్య కండిగ వార్డు సచివాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. వార్డు కార్యదర్శులకు మార్గనిర్దేశం చేశారు. లబ్ధిదారులతో మాట్లాడారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎక్కడా పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా చేయాలన్నారు. లేఅవుట్లు, లబ్ధిదారుల వివరాలను సరిచూసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇంటి స్థలాలు, గృహాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి మరో మూడు రోజులే సమయం ఉన్నందున వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వార్డు సచివాలయాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియలను సంబంధిత సూపర్వైజర్ అధికారులు, హౌసింగ్ అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. లబ్ధిదారులను సమన్వయం చేసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. కమిషనర్ వెంట ఆర్వో గోపాలకృష్ణ వర్మ, హౌసింగ్ ఏఈ శ్రీధర్, శానిటరీ ఇన్స్పెక్టర్ లోకనాథం ఉన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**కుప్పం, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పరిశీలించారు. సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలను పరిశీలించి కాలువల పైన ఫ్రీ కాస్టింగ్ స్లాబ్స్ అమర్చా లని సూచించారు. అదేవిధంగా 16 వార్డులో ఏవైనా సమస్యలు ఉన్నాయని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## యువతను నమ్మించి మోసం చేసిన సీఎం జగన్

**కుప్పం, మేజర్‌న్యూస్:** యువతను సీఎం జగన్ నమ్మించి మోసం చేశారని రానున్న ఎన్నికల్లో యువత తగు రీతిలో వైసీపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి పేర్కొన్నారు. కుప్పం మండలం కొటాలూరు, టి.సదమూరు పంచాయతీల పరి ధిలో శనివారం తెలుగు యువత సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల సమ యంలో జగన్ యువతకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో యువత టిడిపికి అండగా ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు.


మాట్లాడుతున్న తెలుగుయువత నాయకులు

## ప్రత్యేక అలంకరణలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి


ప్రత్యేక అలంకరణలో స్వామివారు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవట గుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. నవ్వుతున్న లక్ష్మీనరసింహస్వామిగా ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు కార్యనిర్వహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్ మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల వితరణ

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఒంటిపల్లి గ్రామంలో బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్ మరియు కుప్పం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు మహిళలకు కుట్టు మిషన్లను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ లయన్స్ క్లబ్ సభ్యులు డా. సునీల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతను పెంపొందించడానికి మహిళలు స్వయం జీవనోపాధిని పొందేటందుకు టైలరింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందని దీని ద్వారా వారి రోజువారి జీవనానికి సరిపడా సంపాదన సంపాదించుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, ముఖ్యంగా మహిళలు ఎంతో ఆసక్తిగా కుట్టుమిషన్ ద్వారా తమ ఆర్థిక ఇబ్బందులను ఉపయోగపడుతుందని ముందుకు రావడం మరింతమందికి వారు ఆదర్శప్రాయంగా నిలబడతారని ఆయన వారిని అభినందించారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డా.ఎ. మహేష్ మాట్లాడుతూ అడిగిన వెంటనే లయన్స్ క్లబ్ తరఫున 25 వేల రూపాయల విలువగల కుట్టుమిషన్లను సహాయం చేయుటకు ముందుకొచ్చిన కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా.సునీల్ రాజ్ కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఒంటిపల్లి గ్రామంలోని మహిళల ఆలోచనలకు సరైన మార్గాన్ని చూపిస్తూ మహిళలకు మరింత భరోసాని కల్పించారన్నారు . తమ అభ్యర్థనను మన్నించి తమకు కుట్టుమిషన్లను వితరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందని లయన్స్ క్లబ్ వారు బిసియన్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఇచ్చిన ఈ ప్రోత్సాహాన్ని మరింత మందికి చేరువయ్యే విధంగ ముందుకు తీసుకెళ్తామని వ్యవస్థాపకురాలు రత్నశీలమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సత్యేంద్ర, ప్రసాద్, పిజి సెల్వం, సెంథిల్, శివ కుమార్, లెనిన్, ఇంజనీరింగ్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.



కుట్టుమిషన్లను అందచేస్తున్న దృశ్యం


జనసేన పార్టీ ప్రచారంలో ఆ పార్టీ నేతలు

# జనసేన ఇంటింటి ప్రచారం

## – జనసేన ఇంచార్జ్ కోట వినుత చంద్రబాబు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం ఏర్పేడు మండలం, మేర్లపాక పంచాయతీలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి కోటా వినీత చంద్రబాబు నిర్వహించారు. పంచాయతీలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను తెలిపారు. ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను దోపిడీలను రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఫ్యాక్టరీల కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నామని, డ్రైనేజ్ కాలువలు లేవు, స్ట్రీట్ లైట్లు లేవు తదితర సమస్యలు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇచారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, నాయకులు నితీష్ కుమార్, వంశీ, వెంకట రమణ యాదవ్, సురేంద్ర, క్రాంతి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, తోట గణేష్, జ్యోతి రామ్, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, శారద, పేట చిరంజీవి, హేమంత్ గౌడ్, రాజేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్మశాన వాటిక స్థలం కబ్జా... అడ్డుకున్న దళితులు


కబ్జాకు గురైన శ్మశాన స్థలంలో శవాన్ని ఖననం చేస్తున్న గ్రామస్తులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తరతరాలుగా ఉన్న శ్మశాన స్థలాన్ని కబ్జా చేసి శవాన్ని కూడా పూడ్చనివ్వకుండా అడ్డుకోవడంతో చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని గంగాసాగరం విజయనగరం దళిత వాడ దళితులు ఆగ్రహించారు. అప్పటికప్పుడే గుంత తవ్వి ఖననం చేయడంతో కబ్జాదారులకు దళితులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. వివరాల మేరకు గంగాసాగరం విజయనగరానికి చెందిన దళితులు తరతరాలుగా సమీపంలోని ఖాళీ స్థలంలో శ్మశాన వాటిక ఏర్పాటు చేసుకొని అక్కడే శవాన్ని పూడ్చేవారు. శ్మశాన వాటిక ఆనుకొని ఉన్న స్థల యజమాని సైమన్ స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించుకొని చనిపోయిన వారిని ఖననం చేయకుండా అడ్డుకుంటున్నాడు. శనివారం చిన్నయ్య అనే దళిత వృద్ధుడు మృతి చెందాడు. దళిత గ్రామస్తులు శవాన్ని తీసుకొని శ్మశానానికి వెళ్తే ఇక్కడ పోర్చ రాదు అంటూ అడ్డుకోవడంతో దళిత యువకులు మహిళలు, ఘర్షణకు దిగి తాము తరతరాలుగా ఇక్కడే ఖననం చేస్తున్నామంటూ గుంత తవ్వి పూడ్చారు. రెవెన్యూ అధికారులు పోలీసులు కబ్జాకు గురైన స్థలం శ్మశాన వాటికే అంటూ నిర్ధారించారు. వృద్ధుడు చిన్నయ్య శనివారం మృతి చెందాడు. చిన్నయ్య మృతదేహాన్ని పూడ్చేందుకు ప్రయత్నిస్తే శ్మశానాన్ని కబ్జా చేసిన సైమన్ అతడి అనుచరులు అడ్డుకున్నారు. ఈ సంఘటనతో గంగాసాగరంలో ఉద్రిక్తత నెలకొంది. ఘర్షణల నడుమ చిన్నయ్య శవాన్ని కబ్జాకు గురైన స్థలంలోనే గ్రామానికి చెందిన మహిళలు, బంధువులు ఖననం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఆర్థిక భరోసా

## - రూ 1.50 లక్షల చెక్కులు బాధితులకు అందజేత



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తు న్నట్లు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. రూ.25 లక్షల వరకు ఆరోగ్య శ్రీ వైద్య సేవలు చేయించుకునే వెసలుబాటు కల్పించారన్నారు. ఇతర రాష్ట్రాల్లో మెరుగైన వైద్య సేవలు పొందిన వారికి సీఎం ఫండ్ నిధులు అందజేస్తూ అండగా నిలుస్తున్నట్లు వెల్లడించారు. శనివారం తుమ్మలగుంట నివాసం వద్ద చెవి రెడ్డి మోహిత్‌రెడ్డి బాధితులకు రూ.1.50 లక్షలు చెక్కులు అందజేశారు. మంగళం పంచాయతీ బీటీఆర్ పురంకు చెందిన దీనదయల్ కు రూ.80 వేలు, పాకాల మండలం వరదప్ప నాయుడు పేటకు చెందిన చలం చలపతికి రూ.70 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందుకున్నారు. చిరు వ్యాపారం అయిన తనకు అనారోగ్యంకు గురయ్యాను. సీఎం రిలీఫ్ ఫండ్ నగదు నా కుటుంబానికి ఎంతో ఉపయోగకరం అని మంగళంకు చెందిన దీనదయాల్ అన్నారు.

# జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ ప్రణాళికలు

## - కలెక్టర్ ఎస్.షన్మోహన్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ సంసిద్ధత పై శనివారం అమరావతి నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు



శాంతిపురం తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలని ఇందుకు ముందస్తు ప్రణాళికలను రూపొందించు కోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు నియామకం కాబడ్డ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు పోలింగ్ కేంద్రాలలో కనీస ప్రాథమిక వసతులు, భద్రతా ఏర్పాట్లు ఫొటో ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ తదితర ఏర్పాట్లు పై ప్రణాళికతో ముందుకు వెళ్లానన్నారు. జిల్లాలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి వివిధ అంశాలలో ప్రాథమిక శిక్షణ అందించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలు అన్నింటిలోనూ విద్యుత్, టాయిలెట్ మంచి నీటి సదుపాయం కనీస ప్రాథమిక వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్‌కి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించి జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకొని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి డిఆర్ఓ బి.పుల్లయ్య, ఎలక్షన్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

# గోవింద సంకీర్తనలతో మార్మోగిన తిరునగరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో అడుగడుగునా భక్తిభావనాతో నిత్య గోవిందా నామ స్మరణ వినిపిస్తుంది. రాయలసీమ రంగస్థలి కళాకారులు ప్రతి శనివారం నగర సంకీర్తన చేయాలని సంకల్పించారు.



ఈ క్రమంలో శనివారం వేకువజామున స్నానమాచరించి గోవింద నామాలు ధరించి గోవింద నామ సంకీర్తనలు చేస్తూ గోవిందరాజ స్వామి ఆలయ మదవిధుల్లో మంగళ వాయిద్యాలు నడుమ పర్యటించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన తిరుపతిలో భగవంతుని సంకీర్తన చేయడం లేదా భజన చేయ డం ఎంతో పుణ్యాన్ని ఇస్తుందన్నారు. తిరు పతి లాంటి పుణ్యక్షేత్రంలో పుట్టడం లేదా జీవించడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని పేర్కొన్నారు. సంకీర్తనల ద్వారా ప్రజలలో తిరుపతికి విచ్చేసే భక్తులలో కనువిప్పు తీసుకురావాలని గోవింద నామస్మరణను పటిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు వాసు, సుబ్రహ్మణ్యం రెడ్డి కొండె చెంగారెడ్డి పొన్నాల జేజిరెడ్డి, శంభోల హరినాథ్, ధనంజయల రెడ్డి, నరసింహారెడ్డి, సాగర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కళాకారులు ఉన్నారు.



# 29 నుండి శ్రీకల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు

## - ఏర్పాట్లలో టీటీడీ అధికారులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఈనెల 29 నుండి మార్చి 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 28వ తేదీ సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ప్రతిరోజు ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు, 29 వ తేది ఉదయం ధ్వజారోహణం (మీనలగ్నం), రాత్రి పెద్దశేష వాహనం, మార్చి 1వతేది ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం, మార్చి 02వ తేది ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనం, 03 వతేది ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వ భూపాల వాహనం, 04వతేది ఉదయం పల్లకీ ఉత్సవం(మోహినీ అవతారం) రాత్రి గరుడ వాహనం, 05 వతేది ఉదయం హనుమంత వాహనం, సాయంత్రం స్వర్ణరథం, రాత్రి గజ వాహనం, 06 వ తేది ఉదయం ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 08వ తేదీ ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో ముగుస్తాయి. ఈ నెల 22న ఉదయం 6 నుండి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగనుంది. ఈ సందర్భంగా టిటిడి అధికారులు ఆలయ శుద్ధి నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీనివాస మంగాపురం ఆలయంలో టిటిడి అధికారులు విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

## - వైసిపి మహిళా నేత బియ్యపు వాణిరెడ్డి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలో బసవయ్య పాలెం,చర్చ కాంపౌండ్, ఎస్‌టి కాలనీ, జ్ఞానం కండ్రిగ, హరిజనవాడ గ్రామాలలో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. మరో 2 నెలలలో ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మకండి. ముందుగా బియ్యపు శ్రీవాణి రెడ్డికి తట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసు నాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి, శివశంకర్, ఎంపీటీసీ పద్మ, కన్వీనర్ సుబ్బరాయుడు, హరిబాబు, విజయ్ యాదవ్ ,ప్రకాష్ యాదవ్, పీటర్, నాగ ముని, కిరణ్, చక్రవర్తి, హరి గోపాల్, గరటారెడ్డి, కొన్నలి రమేష్, కోవి చంద్రయ్య నాయుడు, కో ఆప్షన్ మెంబర్ ప్రేమ్ కుమార్, మణి నాయుడు, గుడ్లూరు వెంకట్రామానాయుడు, గంగాధర్, భాస్కర్ రెడ్డి, నాగేంద్ర, తిరుపాల్, రంగయ్య, చింతా రాజేంద్ర,మునికృష్ణ, సుబ్రహ్మణ్యం, ఆనంద్, వీరాస్వామి,పిల్లమేడు భాస్కర్, మండల నాయకులు, కార్యకర్తకు పాల్గొన్నారు.





## కంటి శస్త్ర చికిత్సకు 30 మంది ఎంపిక

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పిఈఎస్ మెడికల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రతినెల రెండవ శనివారం ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ జోనల్ చైర్ పర్సన్ డా. ఎ మహేష్ తెలిపారు. అందులో భాగంగానే శనివారం నాడు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, కంటి వైద్య శిబిరంతోపాటు ఈసారి నుండి ఉచితంగా చక్కెర వ్యాధి వైద్య పరీక్షలు కూడా చేపడుతున్నామని ఇవి కూడా ప్రతి రెండవ శనివారం కంటి వైద్య శిబిరంతో పాటు నిర్వహిస్తారన్నారు. కుప్పం ప్రాంతానికి దగ్గరలో ఉన్నటువంటి వందమందికి పైగా ఈ వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలను చేయించుకున్నారని, అందులో 30 మందిని శస్త్ర చికిత్సకు పిఈఎస్ వైద్యులు సిఫార్సు చేసినట్లు మహేష్ తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి మధ్యాహ్న భోజనాన్ని లయన్ సతీష్ వారి కుటుంబ సభ్యులు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సత్యేంద్ర, కోశాధికారి ప్రసాద్, లయన్ డా. సునీల్ రాజ్, డా. కృష్ణమూర్తి ,శివ శంకర్, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల లియో లయన్స్ క్లబ్ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గంగాధర్, పి ఈ ఎస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## రాజనాల బండలో ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని వెంగళపల్లి గ్రామపంచాయతీ లోగల సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయాన్నే అభిషేకం అలంకరణ నిర్వహించారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కక్షిదారులు భక్తులు కొందరు ప్రమానాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకొని వెళ్లారు.ఇక్కడ ప్రమానం చేస్తే తప్పు చేసిన వారికి వెంటనే దేవుడి మహిమ చూపిస్తాడని భక్తుల నమ్మకం.ప్రస్తుతం రాజనాల బండ ఆంంజనేయస్వామి దేవస్థానం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో ఉన్నది. టిటిడి ఆలయ ఇన్‌స్పెక్టర్ భాను ఆధ్వర్యంలో భక్తులకు సేవలు అందించారు కర్ణాటక తమిళనాడులో నుంచి వచ్చిన భక్తులకు స్వామివారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.



## లోక్ అదాలత్ విజయవంతం చేయాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు మార్చి 9వ తేదీ జరుగు జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్, శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి, జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ అన్ని శాఖల సహకారంతో రాబోయే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని తెలిపారు. లోక్ అదాలత్ అనేది ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాలలో ఒకటి. ఇది న్యాయస్థానంలో లేదా వ్యాజ్యానికి ముందు దశలో పెండింగ్లో ఉన్న వివాదాలు కేసులు సామరస్యంగా పరిష్కరించుకొని రాజీచేసుకునే వేదిక. ఈ చట్టం ప్రకారం లోక్ అదాలత్ ఇచ్చే అవార్డు సివిల్ కోర్ట్ యొక్క డిక్రీగా పరిగణించబడుతుంది, ఇది అంతిమమైనది, అన్ని పక్షాలకు కట్టుబడి ఉంటుంది అటువంటి అవార్డుల పై ఎలాంటి అప్పిలు ఏ న్యాయస్థానం ముందు ఉండదు. ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.



## దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకి ఘన నివాళి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధ్రేశ్వరి పిలుపు మేరకు రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ సూచనలుతో శ్రీకాళహస్తి నియోజకవర్గ కేంద్ర పార్టీ కార్యాలయంలో ఉదయం 11.00 గంటలకు పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకీ దేశ అత్యున్నత పౌరపుస్కారమైన భారతరత్న లభించిన సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా సంస్మరణ సభను గరికపాటి రమేష్ బాబు, బీజేపీ నేతలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కో - కన్వీనర్ పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు సంయుక్తంగా మాట్లాడుతూ బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ దక్షిణాది రాష్ట్రాల్లోని తెలుగు జాతిని గుర్తెరిగి దేశ అత్యున్నత పౌర పురస్కరమైన భారతరత్న అవార్డు ఇవ్వడంపై దేశ పౌరలుతో పాటు తెలుగు రాష్ట్రాల ప్రజలు గర్వంగా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, గరికపాటి రమేష్ బాబు తెలిపారు. ఆర్థిక సంస్కరణల రూప శిల్పి, బహు భాషా కోవిధుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, ప్రపంచంలోనే భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మారడానికి పునాది వేసిన తెలుగు ముద్దు బిడ్డను గుర్తించి దివంగత పీవీ నరసింహారావుకి భారతరత్నతో సత్కరించిన మన ప్రధాని నరేంద్రమోదీ దార్శ నికతకు నిదర్శనమని నరేంద్రమోదీని మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, గరికపాటి రమేష్ బాబు మోదీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, శ్రీకాళహస్తి రూరల్ అధ్యక్షులు కునాటి నాగరాజు, తొట్టంబేడు మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, సీనియర్లు సొట్ట సుకుమార్, కుప్ప ప్రసాద్, జీవి ఆమర్నాథ్, ఇమ్మిడిశెట్టి మోహన్ రావు, ప్రధాన కార్యదర్శిలు కోనేటి అయ్యప్ప, పుణ్యం ఢిల్లీ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కందాటి సుబ్బరామిరెడ్డి, ఓబీసీమోర్చా జిల్లా సెక్రటరీ పెద్దపాలెం రవి అచ్చారి, చొక్కాని రవిచంద్ర, పుచ్చకాయల రమేష్ యాదవ్, గాదిపాకుల యతీష్, కలపాటి మోహన్ రావు, పగడాల ప్రతాప్, తానికొండ్ల భరత్ నాయుడు, సింగమాల కుమార్, యువమోర్చ సూరా బిందు కుమార్, సజ్జా హరీష్, టి. చెంచురెడ్డి, జాజల మురళీ, మల్లం గణపతి, బి. పవన్, ఎం. జితేంద్ర కొత్తూరు ప్రతాప్, గిరిధర్ సాయి, షేక్ అబ్దుల్లా, నాని, పోకల నరేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## 12న మోడల్ స్కూల్ హాస్టల్ భవనం ప్రారంభం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఈనెల 12న రొంపిచెర్ల మోడల్ స్కూల్ హాస్టల్ భవనాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు చైర్మన్ మీనాక్షి, ప్రిన్స్ పాల్ డాక్టర్ సరళ శనివారం తెలిపారు. తిరుపతి - మదనపల్లి జాతీయ రహదారిలోని రొంపిచెర్ల క్రాస్ రోడ్డులో మోడల్ స్కూల్ హాస్టల్ భవనాన్ని రూ.3 కోట్లతో విద్యార్థులకు సౌకర్యంగా అధునాతనంగా నిర్మించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో మోడల్ స్కూల్ హాస్టల్ భవన నిర్మాణం వేగంగా పూర్తి అయిందన్నారు. మంత్రికి పాఠశాలలోని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు రుణపడి వుంటామని అన్నారు. ఈ భవనాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం ప్రారంభిస్తారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అఖిల గాండ్ల తెలికుల ఆత్మీయ సమావేశానికి ఆహ్వానం

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అఖిల గాండ్ల కుప్పం నియోజకవర్గ ఆత్మీయ సమావేశాన్ని నేడు (ఆదివారం ఉదయం 9:30 గంటలకు) కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని, కమతమూరులో వుండు శ్రీ దండు మారెమ్మ దేవస్థానం మందు నిర్వహించునట్లు కుల పెద్దలు తెలిపారు. ఈ సమావేశంనందు గాండ్ల కుల అభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాలు చర్చించనున్నట్లు తెలిపారు. త్వరలో జరగబోవు ఎన్నికల తర్వాత, అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ద్వారా గాండ్ల సంఘానికి ప్రభుత్వం నుండి స్థల సేకరణగావించడం, పెళ్లిళ్లు వగైరా శుభకార్యాలు నిర్వహించడానికిగాను కమ్యూనిటీ భవన నిర్మాణం చేపటడం, కుల వృత్తి నిర్వహించడానికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక వనరులు సమకూర్చుకొనుటకు, సబ్సిడీలు, పొందడం, విద్యా, ఉద్యోగ భద్రతకు, కుల అభివృద్ధి విషయాలు చర్చిస్తారని తెలిపారు. ఈ ముఖ్యమైన సమావేశానికి నియోజకవర్గం 5 మండలాల్లో అన్ని గ్రామాల నుండి కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై అందరి అభిప్రాయాలు తెలియపరచి ఈ సమావేశాన్ని దిగ్విజయం చేయవలసిందిగా వారు కోరారు.

## మహిళలు ఆర్థికంగా, పరిపుష్టిగా అభివృద్ధి చెందాలి

### - వైకాపా నాయకురాలు పవిత్ర రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పురపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 869 స్వయం సహాయక సంఘాలకు, 8216 మంది సంఘ సభ్యులకు 8 కోట్ల పది లక్షల వేల తొమ్మిది వందల ఎనభై ఒక రూపాయలు మెగా చెక్కును శ్రీకాళహస్తి ఎమ్మెల్యే తనయ బియ్యపు పవిత్రారెడ్డి, మునిసిపల్ కమిష నరు చేతలు మీదుగా సంఘ సభ్యులకు పంపిణీ చేసినారు. ఇప్పటి వరకు నాలుగు విడతలుగా ఆసరా శ్రీకాళహస్తి మునిసిపాలిటీ మెప్మా కు 31.57 ముప్పై ఒక కోటి ఎబ్భై ఏడు లక్షలు రూపాయలు లబ్ది చేకూరింది. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెప్మా అర్బన్ మార్కెట్ 1,కథ, హ్యాండ్ క్రాఫ్ట్, కలంకారి 2 ఆభరణ , నగలు గాజులు ఫాన్సీ వస్తువులు, 3 వస్త్ర చేనేత, ఫాన్సీ డిజైన్ చీరలు 4 ఆహా అన్ని రకాల ఫుడ్ ఐటమ్స్, మెప్మా తయారు చేయు ఉత్పత్తులు కథ, వస్త్ర, ఆభరణ, ఆహా వస్తువులను వరుస క్రమములో అమ్మకాలు నిర్వహించారు. బియ్యపు పవిత్రారెడ్డి స్టాల్స్ ను సందర్శించి స్టాల్స్‌ను ప్రారంభించారు. హ్యాండీ క్రాఫ్స్ లెదర్ పప్పెట్స్ లెదర్ ల్యాంప్స్ జువెలరీ ఆహార పదార్థాలు స్టాల్స్‌ను ఎమ్మెల్యే తనయ పవిత్రారెడ్డి సందర్శించడం జరిగింది, చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడానికి హ్యాండ్ వాష్ స్టేషన్‌ను శాసన సభ్యులు తనయ బియ్యపు పవిత్రరెడ్డి చేతలు మీదుగా ప్రారంభించారు. మెప్మా సంఘ సభ్యులు, పార్టీ వార్డు ఇంఛార్జలు నాయకులుతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినారు. కేక్ కట్ చేశారు. మహిళలు సంతోషంతో జేజేలు పలికి ముఖ్యమంత్రికీ ధన్యవాదాలు తెలియచేశారు. పిల్లలు కూచి పుడి నాట్య పదర్శన, సాంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శనను సంఘ సభ్యులు తిలకించారు. ఈ కార్యక్రమం సుమతమ్మ శ్రీకాళహస్తి బోర్డ్ మెంబెర్‌గా మున్సిపల్ కమిషనర్ ఎం రమేష్ బాబుగారు, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ ఎన్ ప్రసాద్ వెంకటరమణ, హౌసింగ్ , జిల్లా కార్యాలయ మెప్మా సిబ్బంది అమ్మాజి, స్వాతి కమ్యూనిటీ ఆర్గనైజర్లు ముంతాజ్ బేగం, టిఎల్ఎఫ్ ఆర్పీ, శివపార్వతి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు, వరలక్ష్మి వాణిశ్రీ, అన్ని వార్డ్ సమాఖ్య ఆర్పీలు, సంఘ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# జడ్పీటీసీ పాదయాత్రకు సంఘీభావం

**- వంద కిలోమీటర్ల వద్ద కలసిన వైసీపీ నాయకులు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీశైలం మల్లి కార్జున స్వామి ఆలయం వరకు చంద్ర గిరి నుంచి పాదయాత్ర ప్రారంభించిన చంద్రగిరి జెడ్పిటిసి సభ్యుడు చిలకూరి యుగంధర్ రెడ్డిని చంద్రగిరి వైఎస్ఆర్సిపి నాయకులు కలిసి సంఘీభావం ప్రకటిం చారు. కడప జిల్లా రాజంపేట సమీపం లో 100 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా చిలకూరు యుగంధర్ రెడ్డిని చంద్రగిరి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మస్తాన్, ఎంపీటీసీ సభ్యులు దేయ్యాల మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డిలు కలిసి సంఘీభావం ప్రకటించారు. జడ్పిటిసి యుగంధర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ 100 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేసుకుని శ్రీశైలంకి వెళుతున్న తనను ఇలా చంద్రగిరి వైసీపీ నాయకులు కలసి సత్కరించడం ఎనలేని సంతృప్తి, మనోధైర్యాన్ని ఇస్తుందన్నారు. 9 సంవత్సరాలుగా కాలినడకన చంద్రగిరి నుంచి శ్రీశైలం కు వస్తున్నానని, తొమ్మిదో సారి ఇలా ఊరురా వైసిపి నాయకులు మమ్మల్ని కలిసి అభినందించడం గొప్ప అను భూతినిస్తుందన్నారు. అనంతరం మస్తాన్, దెయ్యాల మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డిలు మాట్లాడుతూ ఆధ్యాత్మిక భక్తి భావాలతో అనునిత్యం దేవుని స్మరిస్తున్న జడ్పిటిసి యుగంధర్ రెడ్డి కి దేవదేవుడు కలియుగ వెంకటేశ్వర స్వామి మనోధైర్యాన్నివాలన్నారు. 108 రోజులు గోవింద మాల ధరించి భక్తిశ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వర స్వామిని పూజిస్తున్న జడ్పిటిసికి మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జడ్పిటిసిని దుశ్యాలవతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## దొంగ ఓటర్ల వెనుక నున్న

# రాజకీయ నాయకుల పేర్లు బయట పెట్టాలి

**- తెలుగు యువత నాయకుల నిరసన**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గంలో ఉన్న 35 దొంగ ఓటర్ల వెనుకనున్న అసలు సూత్రధారుల పేర్లను బయట పెట్టాలని తెలుగు యువత రాష్ట్ర నేతలు కంకణాల రజనీకాంత్ నాయుడు, ఆర్పీ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం పాత మున్సిపల్ కార్యా లయం ముందు తెలుగు యువత దొంగ ఓటర్ల వెనుకనున్న అసలు సూత్రధారులు పేర్లు బయటపెట్టాలని కోరుతూ నిరసన తెలిపారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీ కాంత్ నాయుడు మాట్లాడుతూ గతంలో జరిగిన తిరుపతి ఎంపీ ఉప ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలాదిగా దొంగ ఓట్ల కార్డులను తయారు చేశారని ఆరోపించారు. ఆ ఉపఎన్నిక రోజు న ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది దొంగ ఓటర్లు తరలివచ్చి దొంగ ఓట్లు వేయటం వల్లే గెలుపొందారని పేర్కొన్నారు. దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన వారిపై ఆరోజున తెలుగుదేశం పార్టీ నాయకులు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీస్ అధికారులు ఎన్నికల అధికారులు నిస్స హాయస్థితిలో ఉండిపోయారన్నారు. ఏది ఏమైనా దొంగ ఓటర్ల నమో దు వెనుకనున్న మున్సిపల్ అధికారులపై ఇప్పటికే ఎన్నికల సంఘం వెయిట్ వేయడం జరిగిందన్నారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతి చంద్ర గిరి నియోజకవర్గం ఉన్నట్లు ఎన్నికల సంఘమే గుర్తించిందన్నారు. దొంగ ఓటర్ల నమోదు వెనుకనున్న అధికారులు సిబ్బంది తప్పనిసరిగా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అయితే ఈ దొంగ ఓటర్ల ప్రక్రి య వెనుక ఉన్న రాజకీయ నాయకుల పేర్లు త్వరితగతిన బయట పెట్టాలని, వారు ఎన్నికలలో పోటీ చేయకుండా ఎన్నికల సంఘం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్ర మంలో తెలుగు యువత నగర అధ్యక్షులు కరణం సందీప్, గాలి పవన్ కాజా షేక్ బాబి ప్రశాంత్ ప్రసన్న గోపి పాల్గొన్నారు.

# వైసీపీ గ్రామ నాయకుడిపై దాడి


దాడి లో గాయపడ్డ శోభన్ బాబు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** తనపై దాడి చేసినవారిపై చర్య లు తీసుకోవాలని మండలంలోని కారిపాకం సచి వాలయ వైసీపీ కన్వినర్ పెరిశెట్ల శోభన్‌బాబు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంలో తన నుదుట గాయమై మూ డుకుట్లు పడినాయని, సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందినట్టు బాధితుడు శోభన్ తెలిపారు. ఈ విషయమై ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా నాపై దాడి చేసినవారే.. నేడు దుర్భాష లాడినట్టు నాపైఫిర్యాదు చేసినట్టు, గ్రామ పెద్దలతో మాట్లాడు కోవాలి అని సలహా ఇచ్చారని తెలిపారు. ఏదైనా ఉంటే మాట్లా డాలి కాని, భౌతిక దాడి చేయడం ఎంత వరకు కరెక్ట్ అని శోభ న్‌బాబు తన ఆవేదన వ్యక్త పరచారు. తన ఫిర్యాదును స్వీకరించి తనకు తగిన న్యాయం చేయాలని శోభన్ బాబు కోరారు. ఇదే రీతిలో తనతో ఉన్న మరొక వ్యక్తికి కూడా బెదిరింపులతో హెచ్చరికలు జారీ చేశారని శోభన్ బాబు తెలిపారు. తనకు ప్రాణహాని కూడా ఉందని, తనకు ఏదైనా జరిగితే అందుకు ఫిర్యాదులో తెలిపిన వారే కారకులు అవుతారని పేరిశెట్ల శోభన బాబు అన్నారు. ఇటీవల కాలంలో భౌతిక దాడులకు దిగడం, బెదిరింపులకు గురిచేయడం సర్వ సాధారణ విషయంగా మారుతుందని, చట్టం, పోలీసులు ఉన్నారు అన్న భయం సన్నగిల్లు తుందని, ఇలా ఉంటే సామాన్యులు పగటి పూట తిరగాలి అంటే కూడా భయపడే పరిస్థితి, తలెత్తే పరిస్థితి వస్తుందని, అలాంటి పరిస్థితి రాకముందే, సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని కొందరి అభిప్రాయం.

# జోరుగా వైకాపా అభ్యర్థి ఎన్నికల ప్రచారం



**బంగారుపాలెం, మేజర్ న్యూస్:** బంగారుపాలెం మండలంలోని తిమ్మోజుపల్లి, కురపల్లి పంచాయతీలోని 3వ రోజు ప్రచారాన్ని ప్రారం భించిన పూతలపట్టు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ ఈ కార్యక్రమంలో గడప గడప వద్దకు వెళ్లి జగనన్న ప్రవేశ పెట్టిన పథకాలు వివరిస్తూ... ఫ్యాన్ గుర్తు పై ఓట్ వేసి అఖం డ మెజారిటీ తో గెలిపించాలని శాసనసభ్యులు అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు జగనన్న చేసిన పథకాలను గుర్తుపెట్టుకుని మళ్ళీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, సర్పంచ్ రేఖా, జిల్లా ఉపాధ్యక్షులు శరత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, పాలాక్షి రెడ్డి ప్రసాద్ రెడ్డి, చిత్తూరు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, స్థానిక నాయకుడు విజయరెడ్డి, భగత్, భార్గవ్‌రెడ్డి, బాలాజీరెడ్డి, వెంకటగిరి ఉప సర్పంచ్ కుమార్ స్వామి, ఎంపిటిసి హేమ, నాయకులు కమలాపతిరెడ్డి, భాను రెడ్డి, మాజీసర్పంచ్ చంద్ర రెడ్డి, సతీష్, బంగారుపాలెం ఎక్స్ వై వైస్ ప్రెసిడెంట్ రఘు, సుబ్రహ్మణ్యం, శేఖర్, విద్యార్థి విభాగం శైలేష్, కిరణ్ రఘుపతి రాజు యూత్ ప్రెసిడెంట్ జగదీష్, డీలర్ వేణురెడ్డి, ముంగర మడుగు నాయకులు చంద్రన్, మొగిలయ్య కిరణ్, ప్రదీప్, నాగభూ షణం రెడ్డి చిన్నారెడ్డి ప్రకాష్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఒంటిపల్లి గ్రామంలో బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్, కుప్పం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శనివారం మహిళలకు కుట్టు మిషన్లను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ లయన్స్ క్లబ్ సభ్యులు డా. సునీల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతను పెంపొందించడానికి మహిళలు స్వయం జీవనోపాధిని పొందేటందుకు టైలరింగ్ ఎంతగానో ఉప యోగపడుతుందని దీని ద్వారా వారి రోజువారి జీవనానికి సరిపడా సంపాదన సంపాదించుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, ముఖ్యంగా మహిళలు ఎంతో ఆసక్తిగా కుట్టుమిషన్ ద్వారా తమ ఆర్థిక ఇబ్బందులను ఉపయోగపడుతుందని ముందుకు రావడం మరింతమందికి వారు ఆ దర్శప్రాయంగా నిలబడతారని ఆయన వారిని అభినందించారు. అదే విధంగా లయన్స్ క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డా.ఎ. మహేష్ మాట్లా డుతూ అడిగిన వెంటనే లయన్స్ క్లబ్ తరఫున 25 వేల రూపాయల విలువగల కుట్టుమిషన్లను సహాయం చేయుటకు ముందుకొచ్చిన కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా.సునీల్ రాజ్ కి ఆయ న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఒంటిపల్లి గ్రామంలోని మహిళల ఆలోచనలకు సరైన మార్గాన్ని చూపిస్తూ మహిళలకు మరింత భరో సాని కల్పించారన్నారు. తమ అభ్యర్థనను మన్నించి తమకు కుట్టు మిషన్లను వితరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందని లయన్స్ క్లబ్ వారు బిసియన్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఇచ్చిన ఈ ప్రోత్సాహాన్ని మరింత మందికి చేరువయ్యే విధంగ ముందుకు తీసుకెళ్తామని వ్యవ స్థాపకురాలు రత్నశీలమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సత్యేంద్ర, ప్రసాద్, పిజి సెల్వం, సెంథిల్, శివ కుమార్, లెనిన్, ఇంజనీరింగ్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

# వన వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో వన వేణుగోపాలస్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవరగుడిపలి -ఆడారెడ్డిపల్లి సమీ పంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామిని శనివారం ప్రత్యేకం గా అలంకరించి పూజలు చేశారు. స్వామివారికి పాలా భిషేకం చేశారు. భక్తులు స్వా మివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకు న్నారు. ఆంజనేయస్వామి విగ్రహానికి భక్తులు పూజలు చేశారు.

# బాబు కావాలి... నాని గెలవాలి...

**- జాబు రావాలి... భవిష్యత్తు మారాలి..**

**- టిడిపి మహిళా నేత పులివర్తి సుధారెడ్డి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సంపద సృష్టికర్త, విజన్ కలిగిన నేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. అందుకే బాబు కావాలని అలాగే నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన పులివర్తి నాని గెలవాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె పాకాల మండలం, దామలచెరువు పంచాయతీ, రాజీవ్‌నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి సుధారెడ్డి ఇం టింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. జాబు రావా లన్నా భవిష్యత్తు మారాలన్నా జరగబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు గెలవాలన్నారు. వైసీపీ అరాచక పాలనను అంతం చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. చెవిరెడ్డి లాంటి ఎమ్మెల్యేను తాను జీవితంలో చూడలేదని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం కరెంటు ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.64వేల కోట్ల రూపాయలు భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం బటన్ నొక్కడం వల్ల రాష్ట్రంలో ప్రతి కుటుంబం రూ.8 లక్షలు నష్టపోయిందని ఆమె ఆరోపించారు. జాబ్ క్యాలెండర్, సీపీఎస్ రద్దు, మద్య నిషేధం, రైతు ఆత్మహత్యలు ఆపేందుకు ఎందుకు బటన్ నొక్కలేదు? అని ప్రశ్నిం చారు. థాయిలాలతో చెవిరెడ్డి చేస్తున్న మోసాలను ప్రజలు తెలుసు కోవాలని కోరారు. ప్రశాంతమైన చంద్రగిరి నియోజకవర్గంలో శాంతి భద్రతలు ఉన్నాయా అని విమర్శలు గుప్పించారు. గంజాయి మత్తులో అమాయకులపై దాడులు పెరిగిపోయాయన్నారు. గంజాయి.. గంజా యి అంటూ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ఊదరగొట్టుతున్నా బాధ్యులపై ఒక్క కేసు నమోదు చేయకపోవడం దుర్మార్గమని పేర్కొ న్నారు. పులివర్తి నాని గెలుపుతో చంద్రగిరి పరిస్థితులు మారుతాయని స్పష్టం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో పులివర్తి నానిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న గల్లా రామచంద్ర నాయుడు

# పేట మిట్ట మరో అయోధ్య

## - కోదండరాముడి ఆలయం రామచంద్రుడి సంకల్పం

### - అమర రాజ సంస్థల అధినేత, వ్యవస్థాపకులు గల్లా రామచంద్ర నాయుడు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఒకే మాట ఒకే భాణం హిందూ సనాతన ధర్మానికి ఆద్యుడు ఇక్ష్వాకు వంశంలో జన్మించిన శ్రీకోదండ రాముని తమ స్వగ్రామంలో కొలువు తీర్చేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త, అమర రాజ సంస్థల అధినేత, వ్యవస్థాపకులు గల్లా రామచంద్ర నాయుడు నడుం బిగించారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక పేట మిట్ట గ్రామంలో నూతన చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామంలో జన్మనిచ్చిన రామ చంద్ర నాయుడు ఊరి రుణం తీర్చుకోడానికి అభివృద్ధి పనులు చేపట్టారు. అనువంశిక మైన ఆధ్యాత్మిక చింతనకు ప్రతిరూపంగా ఒక రామాలయాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నారు. భక్తితత్వాన్ని ప్రతిబింబించడమే గాక, భక్తి సంప్రదాయాలను పునరు ద్ధరణ లక్ష్యంగా గ్రామస్తులందరూ స్నేహపూ రిత వాతావరణంతో కలిసి మెలసి ఉండే విధంగా ఆలయ సముదాయం ఉండాలని సంకల్పించారు. పదేళ్ల క్రితం మొదలుపెట్టిన ప్రయత్నాల్లో భాగంగా గ్రామస్తులు అందరితో చర్చించి గ్రామ దేవత విరూపాక్షమ్మ గుడికి చేరువగా ఉన్న గ్రామ కంఠం స్థలంతో పాటు 97 సెంట్ల అదనపు స్థలాన్ని కొనుగోలు చేసి ఆలయ సముదాయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆలయ సముదాయ నిర్మాణానికి 2019 జనవరి నెల 20వ తేదీన ఆగమోక్తంగా భూమిపూజ నిర్వహించారు. సొంత నిధులతో పాటు ముందుకు వచ్చిన పలువురు గ్రామ స్తులు భక్తితో సమర్పించిన విరాళాలతో కోదండరామస్వామి దేవాలయాన్ని నిర్మించారు. సీతా లక్ష్మణ సమేత కోదండ రామస్వామి కొలువై ఉండేలా ప్రధాన ఆలయం నిర్మించి, ఒకవైపు శ్రీకృష్ణమందిరం, మరోవైపు శ్రీ విఘ్నేశ్వరాలయం ఉండేలా రామాలయ సముదాయాన్ని నిర్మించారు. ఆలయ నిర్మాణంలో శిల్ప శాస్త్ర నిపుణుల సహకారంతో మహాబలిపురం నుంచి తెప్పించిన కృష్ణ శిలలతో రూపొందించిన నిలువెత్తు స్తంభాలపై దశావతారమూర్తులను చెక్కించి ఆధ్యాత్మిక సౌందర్యాన్ని పెంపొందించారు. ఆలయ ప్రాంగణంలో గ్రామం అంతా ప్రతిధ్వనించే విధంగా మ్రోగే భారీ గంటను ఏర్పాటు చేసారు. ఇక ఆలయ సముదాయంలోనే సమావేశాలు జరుపుకోడానికి వీలుగా మినీ ఓపెన్ ఆడిటోరియం, పండుగలు, వ్రతాల వంటి సామూహిక కార్యక్రమాలకు అనువుగా ఉండే ఎసి కమ్యూనిటీ హాలు, మధ్యలో చిన్నపిల్లలు ఆడుకోడానికి పార్కు వంటి ఏర్పాట్లు చేసారన్నారు.ఇలా పేటమిట్టను మరో అయోధ్యలా తీర్చిదిద్దడం నభూతో నభవిష్యత్ అన్న రీతిన ఉంది.శ్రీ కోదండ రామస్వామి మహా కుంభాభిషేక ఉత్సవాలు ఈ నెల 12న ప్రారంభించి 15 వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నాయి. 15 తేదీన విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక ఉత్సవాలు జరగనున్నట్లు రామచంద్ర నాయుడు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. భక్తులు తరలి వచ్చి స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## గుడి నిర్మాణానికి ఆటంకంగా మారిన విద్యుత్ వైర్లు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల గ్రామ పంచాయతీ యస్సి కాలనీలో గల పాడుబడిన గంగమ్మ దేవస్థానాన్ని తొలగించి పునర్నిర్మాణం చేపట్టేక్రమంలో గుడి ప్రక్కలో గల విద్యుత్ స్థంభం పై తీగలు గుడి నిర్మాణానికి అడ్డు వస్తున్నాయని, అలాగే గుడి ప్రక్కనే గతంలో ఎప్పుడో వేసిన ఇనుప విద్యుత్ స్థంభం దాన్ని కూడా మార్చాలని,అప్పుడప్పుడు ఇనుప స్తంభానికి విద్యుత్ సరఫరా వస్తుందని, ఎల్లప్పుడు పిల్లలు ఇక్కడే ఆడుకుంటుంటారని గ్రామస్తులు కోరుతున్నారు.

# తిరుమలలో విశాఖ శారదా పీఠం మఠాన్ని పరిశీలించిన ఏపీ హైకోర్టు అడ్వకేట్ కమిషన్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల కొండపైన భవన నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం వారు మఠం నిర్మించారని తిరుక్షేత్రాల పరిరక్షణ సమితి నేత తిరుపతికు చెందిన తుమ్మా ఓంకార్ హైకోర్టులో ప్రజాప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేశారు. శారదపీఠం భూఆక్రమణ చేసేందంటూ దాఖలైన పిటిషన్‌కు స్వీకరించిన హైకోర్టు, వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు అడ్వకేట్ కమిషన్‌ను నియమించింది. ఈ మేరకు హైకోర్డు న్యాయవాది వివేకానంద విరుపాక్ష, పిటిషినర్ తరపు న్యాయవాది జితేంద్ర, టీటీడీ న్యాయాధికారి, రెవెన్యూ అధికారులు మఠాన్ని పరిశీలించారు. భవనం యొక్క చుట్టు కొలతలు, ఎత్తుతో పాటు నిభందనలను ఎక్కడైనా అతిక్రమించారా అనే కోణంలో క్షేత్రస్థాయిలో అడ్వకేట్ కమిషనర్ పరిశీలించారు. కాగా పిటిషన్ వేసిన నాటికి, నేటికి భవనం యొక్క పరిస్థితి వేరేలా ఉందని, హైకోర్టు ఆర్డరు కూడా బేఖాతరు చేస్తూ మఠం నిర్వహకులు భవన నిర్మాణం చేపడుతున్నారని, కమిషన్ తనిఖీలు వస్తుందని తెలిపి రాత్రికిరాత్రి సెల్లార్ లోని గదులను, మండపం యొక్క గోడలను తొలగించి కార్ పార్కింగ్ స్థలంగా మార్చారని, ఏ మాత్రం భద్రతా ప్రమాణాలు లేకుండా కనీసం సెట్ బ్యాక్స్ కూడా లేకుండా ఇష్టప్రకారం భవనాన్ని నిర్భించారని పిటిషనర్ అన్నారు. అతిక్రమణలను తొలగించమని కోర్టు తీర్పు ఇస్తుందని ఆశీస్తున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి 108 కలశాలు విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు రైల్వే కోడూరు వాస్తవ్యులు ఆదర్శ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అధినేత కంచిరాజు చెంగల్‌రాజు కంచిరాజు కళావతి కుటుంబ సభ్యులు 108 కలశ చెంబులు సుమారు 1,10,000 విలువ గల కలశలు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానంనకు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ నాబాల్య మిత్రుడైన రైల్వే కోడూరు వాస్తవ్యులు ఆదర్శ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అధినేత చెంగల్ రాజు వివిధ దేవస్థానంనకు అనుబంధం దేవాలయాలకు మహా కుంభాభిషేకంకి అడిగిన వెంటనే సుమారు రూ. లక్ష పదివేలు విలువ గల 108 కలశ చెంబులు దేవస్థానంకి అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులందరికీ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. అనంతరం



శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి కలశాలను విరాళంగా అందిస్తున్న దాతలు

స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- మార్చి 18 నుంచి 30 వరకు పరీక్షల నిర్వహణ**
**- జిల్లాలో 30921 మంది విద్యార్థులు, 162 పరీక్ష కేంద్రాలు, 6 ఫ్లయింగ్ స్క్వాడ్‌ల ఏర్పాటు**
**- సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా : జిల్లా జాయింట్ కలెక్టర్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో మార్చి18 నుంచి 30 తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా, నిర్వహించేలా పకడ్బందీగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్లో సంబందిత శాఖల సిబ్బందితో 10 పరీక్షల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. 2024 సంవత్సరపు పదవతరగతి పరీక్షలను ఎంతో జాగ్రత్తగా ఉండి పగడ్బందీగా పరీక్షలు నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 162 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయాలని, ఏమైనా లోటుపాట్లు ఉంటే ముందుగానే చక్కదిద్దాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తాగు నీటి వసతి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, బీపీ, షుగర్ చెక్ చేసే పరికరాలు, అత్యవసర మందులతో వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఒకరూ అందుబాటులో ఉండాలన్నారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. మాస్ కాపీయింగ్‌ను నిరోధించేందుకు 6 ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి ప్రతిరోజూ కేంద్రాలను తనిఖీ చేస్తాయన్నారు. అలాగే సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టిపెట్టార న్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ మార్చి 18వ తేది నుంచి 27వ తేదీ వరకు, ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణ మార్చి 1వ తేది నుంచి 19 వ తేదీ వరకు జరగనున్నాయని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లాలో పదవ తరగతి విద్యార్థులు అందరూ కూడా పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ.. జిల్లాలో పదవ తరగతి మార్చి 2024 పరీక్షలకు సంబంధించి మొత్తం 30921 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకానున్నారని చెప్పారు. జిల్లాలో 162 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులను 8.45కు కేంద్రాల్లోకి అనుమతిస్తామన్నారు. ఆలస్యంగా వచ్చిన వారిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఈఓ, డిఎంహెచ్ఓ శ్రీహరి, డిపిఓ రాజశేఖర్‌రెడ్డి, ఆర్ఐఓ ప్రభాకర్‌రెడ్డి, తిరుచానూరు ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అనంతలో సుప్రీం కోర్టు జడ్జి పర్యటన దృశ్యాలు










































# అందరి సహకారంతో నే కాణిపాకం అలయాభివృద్ధి

**ఆలయ ఉభయదార్లు సహకారం ప్రధానం... ఆలయ ఉభయదార్లు కు ప్రాముఖ్యత ఇస్తున్నాము**
**ఎన్నికలు కోడ్ వస్తుందని గ్రంథము ముఖ్యమంత్రి చే ఆవిష్కరణ...ఆలయ ఉభయదార్లు ధర్నాలు చేయడం భావ్యం కాదు**
**సమస్య లు చెప్పండి పరిష్కరించకుందాం...కాణిపాకం వరసిద్ధుని గ్రంథములో ఉభయదార్లు కృషి ప్రచు రించాం**
**ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు విజ్ఞప్తి**

ఐరాల,(మేజర్ న్యూస్)
కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశిష్యులు మేరకు చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు రెడ్డెప్ప, పూతలపట్టు ఎమ్మెల్యే పర్యవేక్షణలో ఆలయ ఉత్సవ ఉభయదార్లు సలహాలు సూచనలు మేరకే దాతల సహకారం తోనే ఇలాఅందరి సహాయ సహకారాలతో నే అంచులు అంచులుగా అభివృద్ధి చెందింద ని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు అన్నారు. అయితే విజయ వాడకు చెందిన శ్రీ లక్ష్మీ సీత రామాంజనేయులు శర్మ రచించిన శ్రీ వినాయక వైభవం ,ఉపవాస విధానము గ్రంథము ను ఈనెల 8 వతేది గురువారం విజయవాడ అమరావతి నందు ఉన్న సి ఎం కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతులు మీదగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ,రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ ,దాతలు ఆధ్వర్యంలో ఆవిష్కరించిన సంగతి విదితమే. ఆలయంలో ఆలయ ఉభయదార్లుకు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్,ఆలయ ఈవో లు ఏకపక్ష ధోరణి వ్యవహరిస్తున్నడం తోపాటు ఆలయంలో ఉభయదార్లుకు ప్రధాన్యత ఇవ్వడంలేదని, శ్రీ వరసిద్ధుని చరిత్ర గ్రంథము లో ఆలయ ఉభదార్లు సహకారాలు,కృషి ప్రస్థాపించ లేదని ఈనెల 9వతేది శుక్రవారం ఉదయం కాణిపాకం ఆలయ ఈవో కార్యాలయం ముందు ఆలయ ఈవో బదిలీ చేయాలి,ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ రాజీనామా చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ ఆలయ ఉభయదార్లు ధర్నా చేపట్టడం పై ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ ఎ. మోహన్ రెడ్డి ,ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు శనివారం స్వ%శీ%దించి పత్రిక విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ అభివృద్ధికి భూ ములు ఇవ్వడం చేతనే ఆలయం అంచులు అంచులు గా అభివృద్ధి చెందింది అంటే ప్రధానంగా స్థానిక ఆలయ ఉభయదార్లు కారణమన్నారు. అయితే ఆలయంలో ప్రధానంగా ఆలయ ఉభయదార్లుకు ప్రాముఖ్యత ఇస్తున్నామన్నారు. శ్రీవరసిద్ధుని గ్రంథములో స్థానిక ఆలయ ఉభయదార్లు సహాయ స హకరాలు ,కృషి అందులో పొందుపరిచినమన్నారు. ముఖ్యంగా ఎన్నికలు కోడ్ సమీపంలో ఉన్నందున దాతలు చొరవతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి, కొట్టు సత్యనారాయణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ ఎస్ సత్యనారాయణ లు ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతులు మీదుగా స్వామి వారి చరిత్ర గ్రంథము ఆవిష్కరించమన్నారు. దీంతో ఆలయంలో అలాస్ ఉభయదార్లుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ధర్నాలు చేయడంతో భావ్యం కాదన్నారు.

సమస్యలు ఉంటే కూర్చొని పరిష్కారం చేసుకొందాం అనిఆలయ ఉభయదార్లుకు విజ్ఞప్తి చేశారు. అందరి సహకారంతో నే ఆలయ అభివృద్ధి చెందని అందులో కాణిపాకం స్థానిక ఆలయ ఉత్సవ ఉభయదార్లు కృషి ప్రధానంగా ఉందని అందురు సహకారం తోనే ఆలయాన్ని మాస్టర్ ప్లాన్ తో మహాదివ్య క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్,ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో. వెంకటే శు లు కోరారు

# వికసిత భారత్ మా సంకల్పం

**గుడిపాల, మేజర్‌న్యూస్:**
భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ చేపట్టిన పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా, నేడు గుడిపాల మండలం 13 గొల్లపల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ కో కన్వీనర్ దేవరాజ్ నిర్వహించిన ప్రవాసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ వికసిత భారత్ నిర్మాణమే బిజెపి సంకల్పం అని ఉద్ఘాటించారు. అంత్యోదయ మూలమంత్రం, సబ్ కా సాత్ సబ్ కా వికాస్, రైతు సంపన్నభారత్, మౌలిక సదుపాయాల కల్పన, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందడం అనే ముఖ్యమైన అంశాలు దేశానికి మోడీ గ్యారెంటీ అని తెలియజేశారు. గత పదేళ్ళ నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుండి విముక్తి చెందారు. ఈ అంశాలు అన్నింటిని ఇంటింటికి వివరించి నరేంద్ర మోడీ వికసిత సంకల్ప క్యాలెండర్ ను పంపిణీ చేయడం జరిగింది. అలాగే కృష్ణ జింహాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ సంపూర్ణ నుండి రామ మందిర ప్రారంభం చేసిన ప్రధాని నరేంద్ర మోడీని అభినందిస్తూ ఇచ్చిన ధన్యవాద పత్రాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు చిట్టిబాబు కొల్లా, స్వచ్ఛభారత్ జిల్లా కో కన్వీనర్ దేవరాజ్, మాజీ మండల అధ్యక్షులు సోమనాథ్ గౌడ్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏలుమలై, సోషల్ మీడియా కన్వీనర్ సుధీర్ కుమార్ స్థానిక నాయకులు మురుగేష్ , గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు..

## శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు



**తిరుపతి మేజర్ న్యూస్ :** తిరుపతి నగర పరిధిలో అర్బన్ తహసిల్దార్ కార్యాలయం వద్ద శ్రీ లక్ష్మీ పద్మా వతీ సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కొలువ ుదీరారు. ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆలయం వద్ద కమిటీ సభ్యులు మీడియా సమావేశంలో ప్రసంగించారు. బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు అంకురా ర్పణ, 12వ తేదీన ద్వజరోహనము, పెద్ద శేష వాహనము, 13వ తేదీ చిన్న శేష వాహనం, హంస వాహనం, 14వ తేదీన సింహపు వాహనం, ముత్యపు పందిరి వాహనం,15 వ తేదీన కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం, 16వ తేదీన గరుడ వాహనం, 17వ తేదీన హనుమంత వాహనం, కల్యా ణోత్సవంతో పాటు గజవాహనం నిర్వహిస్తారు. 18వ తేదీన సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలు, 19వ తేదీన రథోత్సవం, అశ్వవాహనం, 20 వ తేదీన చక్రస్నానముతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం కానున్నాయని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలియజేశారు. ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు రూపొందించిన వాహనాలు ఆకట్టుకుంటున్నాయి. ఈ బ్రహ్మోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు.

# మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు

**ఎమ్మెల్యే అభ్యర్థి డెప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి**

తిరుపతి మేజర్ న్యూస్ :28వ వార్డ్ స్థానిక మహిళలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం జరిగింది. జగనన్న అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో దాదాపు రూ. 35వేల కోట్లు డ్వాక్రా రుణాలను మాఫీ చేయడం జరిగింది. ఆర్థిక భరోసా ఇచ్చేలా వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ప్రతి ఏడాది రూ. 18,750 ఇస్తున్నారు. మరో వారం రోజుల్లో ఈ ఏడాది నగదు అక్కాచెల్లెమ్మల ఖాతాల్లో వేయనున్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేలా జగనన్న మహిళా మార్ట్లు స్థాపించి లాభాల బాట పట్టించాం. ఇక తిరుపతి అభివృద్ధి విషయానికొస్తే నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించి సరికొత్త నగరంగా తీర్చిదిద్దుతున్నాం. మీ బిడ్డలు మీ కళ్ల ముందే ఉండి ఉపాధి పొందేలా ఐటీ కంపెనీలు తీసుకొచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు. అందుకే ఈసారి ఎన్నికల్లో అక్కాచెల్లెమ్మలు అందరూ నాకు అండగా నిలబడి ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాను.



# బాగా చదవాలి.. తల్లి దండ్రులు గర్వపడేలా ఎదగాలి..!

**- విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శం**
**- జగనన్న స్ఫూర్తి, ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆశీస్సులతో పుస్తకాలు పంపిణీ**
**- 395 పాఠశాలల్లో 23,150 మందికి పంపిణీ**
**- తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి**



**రామచంద్రపురం,మేజర్ న్యూస్** ..“బాగా చదవాలి.. చదువుకున్న తెలివితో మంచి ఉద్యోగం చేతబట్టి సమాజానికి మంచి చేస్తూ కన్న తల్లి దండ్రులు గర్వ పడేలా ఎదగాలి.. అప్పుడే మనం చదివిన చదువుకు సార్థకత చేకూరుతుంది.” అంటూ తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం మండలం పరిధిలోని మిట్ట కండ్రిగ, కుప్పం బాదూరు సికేపల్లి, నెత్త కుప్పం పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, రైటింగ్ ప్యాడ్స్, బ్రెయిన్ ఎక్సర్ సైజ్ ఫజిల్ షీట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 395 పాఠశాలల్లో 23,150 మంది విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యా రంగంలో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిన జగనన్న పరిపాలనను స్ఫూర్తిగా తీసుకుని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆశీస్సులతో ఈ బృహత్తర కార్యక్రమంను చేపట్టినట్లు తెలిపారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పరీక్షలు ప్రారంభమవుతున్న తరుణం లో నోటు పుస్తకాలు పంపిణీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పిల్లలు, వారి తల్లిదండ్రులు బాధ్యతగా హాజరవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

**సరస్వతీ పూజతో ప్రారంభం..!** చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో పుస్తకాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభం కావడంతో పిల్లలు అందరికీ నోటు పుస్తకాలు ఎక్కడికక్కడ పంపిణీ చేశారు. మొదటగా తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సి. మల్లవరం ఎంపీపీ స్కూల్ ఆవరణలో సరస్వతీ పూజ చేసి లాంచనంగా ప్రారంభించారు.

# జిల్లా ఎస్పీ జాషువాకు శుభాభినందనలు తెలిపిన ఎమ్మెల్సీ భరత్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:**
చిత్తూరు జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జాషువాను ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాభిన ందనలు తెలియజేశారు. కుప్పం నియోజకవర్గంలోని రామకు ప్పం మండలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 16న పర్యటించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్య టన ఏర్పాట్లను చూసేందుకు శనివారం ఎస్పీ జాషువా కలెక్ట ర్‌తో పాటు రామకుప్పంకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయ నకు ఎమ్మెల్సీ కేఆర్జే భరత్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాభినం దనలు తెలియజేశారు.





# ఎమ్మెల్యే పెళ్లి కానుకలు పంపిణీ

## - ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటున్న చెవిరెడ్డి కుటుంబం

## - ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చెవిరెడ్డి కుటుంబం చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటుందని, నూతన వధూవరులకు పెళ్లి కానుకలు అందజేసి ఆదుకుంటుందని చంద్రగిరి ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నియోజక వర్గంలో జరుగుతున్న పెళ్లిళ్లకు సొంత నిధులతో పెళ్లి కానుకను అందిస్తున్నారు. అందులో భాగంగా శనివారం చంద్రగిరి మండలం రెడ్డివారిపల్లి పంచాయతీ నందు నివాసం ఉంటున్న దాసరయ్య గారి కేశవులు రెడ్డి కుమార్తె డి. నాగలక్ష్మి అనే వధువుకీ అలాగే చంద్రగిరి మండలం నరసింగాపురం లో నివాసం ఉంటున్న సీ. మస్తాన్ కుమార్తెకు ఈనెల 11వ తేదీన పెళ్లి నిశ్చయ మైంది. ఈ సందర్భంగా బంగారు తాళి బొట్టు, బంగారు నల్లపూసల దండ, వెండి మెట్టెలు, వధూవరులకు బట్టలు, శ్రీవారి ప్రసాదం లడ్డు వడ, స్వీట్ బాక్స్, గ్రీటింగ్ కార్డ్ మన ఎమ్మెల్యే పంపించారు. ఈ పెళ్లి కానుకను చంద్రగిరి ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, చంద్రగిరి డివిజన్ అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, రెడ్డివారిపల్లి గ్రామ సర్పంచ్‌లు రేవతి ప్రకాష్ రెడ్డి, నరసింగాపురం గ్రామ సర్పంచ్‌కే చెంచురత్నం, వార్డు మెంబర్లు, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో దాదాపు ఇప్పటికే 5000 మందికి పెళ్లి కానుకలు అందజేసిన ఘనత చెవిరెడ్డి కుటుంబానిదేనిని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు రాజకీయ సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం నైవేద్య విరామ సమయంలో గోకర్ణ పర్తగాలి మఠం పీఠాధిపతి శ్రీమద్ విద్యాధీష్ తీర్థ స్వామీజీ, తమిళ సినీ కథానాయకుడు జయం రవి, ఏపీ హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత వేర్వేరుగా స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. దర్శనానంతరం తమిళ సినీ కథానాయకుడు జయం రవి మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ నెల 16వ తేదీ తాను నటించిన సైరన్ అనే సినిమా విడుదల కానుందని తెలిపారు. వరుసగా సినిమాలు చేస్తున్నానని బ్రదర్, జీని, కదలిక్క నేరం ఇల్లై, దర్శకుడు మణిరత్నంతో థగ్ లైఫ్ సినిమా చేస్తున్నట్లు తెలిపారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడటానికి జయం రవి నిరాకరించారు.





# రుయాలో యువకుని కళ్ళు దానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రుయా ఆసుపత్రి డయాలసిస్ విభాగంలో చికిత్స పొందుతూ మరణించిన యువకుడి కళ్ళను రుయా లోని అదే విభాగానికి దానం చేశారు. రుయా వైద్యులు తెలిపిన వివరాలు మేరకు తిరుపతి జిల్లా, వెంకటగిరి మండలం వేంపల్లి కి చెందిన సి. హెచ్ సాయిరాం(33)యువకుడి కళ్ళను దానం చేసేందుకు వారి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. వారి కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు ఆధ్వర్యంలో ఆప్తమాలజీ విభాగాధిపతి డాక్టర్ చలపతి రెడ్డి పర్యవేక్షణలో సాయిరాం కళ్లను సేకరించి కళ్ళ బ్యాంకులో భద్రపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ చలపతి రెడ్డి మాట్లాడుతూ సాయిరాం చనిపోతాడని తెలిసి అతని కళ్ళు దానం చేసేందుకు వారి కుటుంబ సభ్యులు ముందుకు రావడం నిజంగా గొప్ప విషయం అన్నారు. 33 ఏళ్ల యువకుడి గొప్ప ఆలోచన మరి కొంతమంది యువకులలో చైతన్యం కలిగిస్తుందని తెలిపారు. మారుతున్న కాలాన్ని బట్టి యువత అవయవదానంకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.మనం చనిపోయిన మన అవయవాలను దానం చేయడం వలన మరి కొంతమందిలో బతికే ఉండచ్చని పేర్కొన్నారు. చనిపోయిన అనంతరం మన యొక్క అవయవాలు పది మందికి ఉపయోగకరంగా ఉంటుందని గ్రహిస్తున్న యువతలో మరింత చైతన్యం ఎంతైనా అవసరం ఉందని సూచించారు.ఎవరైనా కళ్ళు, అవయవ దానంకు ముందుకొచ్చినట్లయితే కళ్ళ విభాగాధిపతి డాక్టర్ చలపతి రెడ్డి,కళ్ళ విభాగ టెక్నీషియన్ ని రమేష్ లకు 99484 88597 నెంబర్ ద్వారా సంప్రదించినట్లయితే సూపరిటెండెంట్ తో



చర్చించి కళ్ళు దానం తీసుకుని కళ్ళు లేని పేద రోగులకు అమర్చడం జరుగుతుందని ఆయన అన్నారు.అనంతరం కళ్ళు లేని వారు మేము అంధులము కాదు అని వారి జీవిత కాలాన్ని కొనసాగించడానికి చేదోడుగా ఉంటుందని కళ్ళు దానం చేసిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి కళ్లదానం సర్టిఫికెట్ ను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్ళ విభాగ టెక్నీషియన్ రమేష్,ఎస్వి వైద్య కళాశాల పి ఆర్ ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్యపై అవగాహన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రగతి సంస్థ ఆద్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం శివగిరికాలనీ, కందాడు, కుక్కలగుంట, పాయల్ సెంటర్ గ్రామలలోని ప్రజలకు పూర్వప్రాథమిక విద్యపై కళాజాత కార్యక్రమాలను నాగేశ్వరరావ్ కళాబృందంచే నిర్వహించబడినది. ఈ కళా బృందం వారు పాటలు, నాటికలు ద్వారా ప్రజలకు, గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, 6 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు, అంగన్వాడీ సెంటర్ల యొక్క ఉపయోగాలు, సేవలు, పోషకాహారాలు తదితర అంశాలపై అవగాహన



కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రగతి సిబ్బంది మాట్లాడుతూ క్రై, సన్ టీవీ సహకారంతో రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాలలో 12 అంగన్వాడీ సెంటర్లకు మౌళిక వసతులు కల్పించడం జరిగింది. ప్రజలలో అవగాహన పెంపొందించడానికి కళజాత కార్యక్రమాలు ఈ 12 గ్రామాలలో నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు, గర్భిణి స్త్రీ లు, బాలింతలు అంగన్వాడీ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సిబ్బంది మండల్ కోఆర్డినేటర్ సుబాష్, రాజేశ్వరి, సుమలత యస్.సి.వి. లీడర్లు, అంగన్వాడీ టీచర్లు, అంగన్‌వాడీ సూపర్వైజర్స్, స్కూల్ టీచర్స్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.